ప్రజాపక్షం
జిల్లా అనుబంధం
కరీంనగర్ సిరిసిల్ల పెద్దపల్లి జగిత్యాల నిర్మల్
ఆదిలాబాద్ మంచిర్యాల నిజామాబాద్ కామారెడ్డి



## మంచినీటి కోసం సిపిఐ ధర్నా



వివరాలు మెయిన్‌లో...

# నిర్దిష్ట సమయంలో అభివృద్ధి పనులు పూర్తి : కలెక్టర్





**ప్రజాపక్షం/పెద్దపల్లి:** ఆర్ అండ్ బి శాఖ ద్వారా జిల్లాలో చేపట్టిన వివిధ అభివృద్ధి పనులను నిర్దిష్ట సమయంలో పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష సంబంధిత అధికారులను ఆదేశించారు.సోమవారం సమీకృత జిల్లా కలెక్టరేట్ లో ఆర్ &బీ శాఖ పని తీరు పై సంబంధిత అధికారులతో జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ఆర్ అండ్ బి శాఖ కింద ఎస్సీ ఎస్టీ సబ్ ప్లాన్, నాన్ ప్లాన్ నిధులు, డిజాస్టర్ మేనేజ్మెంట్ క్రింద మంజూరైన నిధులతో చేపట్టిన పలు అభివృద్ధి, మరమ్మత్తు పనులను నిర్దిష్ట సమయంలో పూర్తి చేసి ప్రజలకు అందుబాటులోకి తీసుకొని రావాలని కలెక్టర్ ఆదేశించారు. ఈ సమావేశంలో ఈఈ ఆర్ అండ్ బీ భావ్ సింగ్, సంబంధిత అధికారులు,తదితరులు పాల్గొన్నారు.

**అర్జీల పరిష్కారం సత్వరమే చేయాలి**

అర్జీల పరిష్కారం సత్వరమే చేయాలని, ప్రజావాణి దరఖాస్తులకు అత్యంత ప్రాధాన్యతనిచ్చి అర్జీలను పెండింగ్ లో ఉంచకుండా పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష సంబంధిత అధికారులను ఆదేశించారు.సోమవారం ప్రజావాణి కార్యక్రమం సందర్భంగా జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష, అదనపు కలెక్టర్ డి.వేణు తో కలిసి సమీకృత జిల్లా కలెక్టరేట్ లో ప్రజల నుండి దరఖాస్తులను స్వీకరించారు.ఎలిగేడు మండలం బుర్హన్ మియాపేట్ గ్రామానికి చెందిన బి.సదయ్య తాను భూమి లేక కొంతమంది దగ్గర్నుంచి 185,187 సర్వే నెంబర్ లో గల 39 గుంటల అసైన్మెంట్ భూమి కొనుగోలు చేశానని,తనయందు దయ తలిచి తన పేరు మీద పట్టా చేయగలరని కోరుతూ దరఖాస్తు చేసుకోగా ఎలిగేడు తహసీల్దార్ కు రాస్తూ అవసరమైన చర్యలు తీసుకోవాలని కలెక్టర్ తెలిపారు.మంచిర్యాల జిల్లా మందమర్రి గ్రామానికి చెందిన నంది పుష్పలత శాంతినగర్ ఐటిఐ కాలనీ వీధి రోడ్డుపై ఇదివరకు ఫిర్యాదులు ఉన్నప్పటికీ చాటు మార్గంగా అక్రమ నిర్మాణాలు జరుగుతున్నాయని వాటిని తొలగించాలని కోరుతూ దరఖాస్తు చేసుకోగా మున్సిపల్ కమిషనర్ పెద్దపల్లికి రాస్తూ అవసరమైన చర్యలు తీసుకోవాలని కలెక్టర్ తెలిపారు.ఓదెల మండలం నాంసానిపల్లి గ్రామానికి చెందిన వి. పైడయ్య, తమ తండ్రి మరణించి మూడు సంవత్సరాలు అవుతుందని, వారి పేరు మీద ఉన్న పట్టా భూమి కి పట్టా పుస్తకం లేనందున జారీ చేయాలని కోరుతూ దరఖాస్తు చేసుకోగా తహసిల్దార్ కు రాస్తూ అవసరమైన చర్యలు తీసుకోవాలని కలెక్టర్ తెలిపారు.



## వేసవిలో తాగు నీటికి ఇబ్బందులు తలెత్తకుండా చర్యలు

వేసవి కాలంలో తాగు నీటికి ఎలాంటి ఇబ్బందులు కలగకుండా ప్రత్యేక చర్యలు తీస్కుంటున్నామని నగర మేయర్ కొలగాని శ్రీనివాస్ అన్నారు. కరీంనగర్ నగరపాలక సంస్థ మంచి నీటి సరఫరాలో భాగంగా సోమవారం రోజు నగరంలోని మానేరు డ్యాం సమీపంలో గల నగరపాలక సంస్థ నీటి శుద్ధీకరణ కేంద్రాన్ని కమిషనర్ ప్రఫుల్ దేశాయ్, ఇంజనీరింగ్ అధికారులతో కలిసి సందర్శించారు. 14, 34, 35 ఎంఎల్ డి పంపుహౌజ్ లు, మోటారు పంపుల పనితీరును, నీటి శుద్ధీకరణ ప్రక్రియను తనిఖీ చేసి పరిశీలించారు.

వివరాలు మెయిన్‌లో...



## పకడ్బందీగా ఇంటర్ పరీక్షలు నిర్వహణ: కలెక్టర్

జిల్లాలో ఇంటర్ పబ్లిక్ పరీక్షలు పకడ్బందీగా నిర్వహించాలని జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష సంబంధిత అధికారులను ఆదేశించారు.సోమవారం సమీకృత జిల్లా కలెక్టరేట్ లో ఇంటర్ పరీక్షల నిర్వహణ పై అదనపు కలెక్టర్ లు జె. అరుణ శ్రీ, డి. వేణు లతో కలిసి సంబంధిత అధికారులతో సమీక్షించారు.ఈ సందర్భంగా మాట్లాడుతూ ఫిబ్రవరి 25 నుంచి మార్చి 18 వరకు జరిగే ఇంటర్ పరీక్షల నిర్వహణకు జిల్లాలో కట్టు దిట్టమైన ఏర్పాట్లు చేయాలని అన్నారు .

వివరాలు మెయిన్‌లో...

## పంచాయతీ పాలకవర్గ సభ్యులకు సన్మానం



**ప్రజాపక్షం /మల్లాపూర్ :** మేజర్ గ్రామపంచాయతీ పాలకవర్గ సభ్యులను మల్లాపూర్ ప్రభుత్వఆసుపత్రి వైద్యాధికారిని వాహిని ఆధ్వర్యంలో సోమవారం ఘనంగా సన్మానించారు. అంతకుముందు పాలకవర్గ సభ్యులు ఆస్పత్రిని సందర్శించి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ఉత్తమ ల్యాబ్ టెక్నీషియన్ గా కలెక్టర్ చేతుల మీదుగా అవార్డు అందుకున్న ఉమాదేవి సుమలతలను పాలవర్గ సభ్యులు అభినందించారు. కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ లక్ష్మ ణ్, ఉపసర్పంచ్ సోమ రెడ్డి, పాలకవర్గ సభ్యులు ఏనుగంటి నరేష్, కొంపల్లి రాకేష్ ,ముత్యాల గంగారాజం, ముష్కరి రమేష్, శేఖర్ ,రాజం ,నాయకులు గంగరాజం, నరేష్,1 వెంకట్ రెడ్డి,చంద్రయ్య, హెల్త్ సిబ్బంది తదితరులున్నారు.

## రాష్ట్ర స్థాయి కరాటే పోటీల్లో విజయం సాధించిన విద్యార్థి

**ప్రజాపక్షం/కోరుట్ల:** కోరుట్ల నియోజక వర్గం లోని మెట్ పల్లి ఫంక్షన్ హాల్ జరిగిన తెలంగాణ రాష్ట్ర స్థాయి కరాటే పోటీలో పాల్గొన్న మన కోరుట్ల గౌతమ్ మోడల్ స్కూల్ విద్యార్థి విజయం సాధించినట్లు ప్రిన్సిపల్ జైనపురం ప్రవీణ్ కుమార్ తెలిపారు. విద్యార్థులకు ఆన్లైన్ గేమ్స్ కు అలవాటు కాకుండా చెడు మార్గంలో వెళ్లకుండా ఉండడానికి కరాటే స్పోర్ట్స్ పట్ల శ్రద్ధ చూపాలని ప్రిన్సిపల్ జైనపురం ప్రవీణ్ కుమార్ తెలపడం జరిగింది. గౌతమ్ మోడల్ స్కూల్ విద్యార్థులకు ప్రతిరోజు ఆటలపై ప్రత్యేక దృష్టి సారిస్తున్నామని అన్నారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపల్ జైనపురం ప్రవీణ్ కుమార్, మరియు డీన్ రాందాస్, కరాటే మాస్టర్ అల్లే రమేష్, పిఈటి ప్రవీణ్ మరియు ఉపాధ్యాయ బృందం, పాల్గొన్నారు.

## ట్రాక్టర్ బోల్తా పడి యువకుడి మృతి

**ప్రజాపక్షం/గొల్లపల్లి :** ట్రాక్టర్ అదుపుతప్పి బోల్తా పడి యువకుడు మృతి చెందిన ఘటన జగిత్యాల జిల్లా గొల్లపల్లి మండలం బీ బీ రాజ్ పల్లి లో చోటు చేసుకుంది.వివరాల్లోకి వెళితే మల్యాల మండలం లంబాడి పల్లి గ్రామానికి చెందిన లెంకల లక్ష్మ ణ్ (18) బీబీ రాజుపల్లి గ్రామంలోని తన మేనత్త చేను వద్ద ఉన్న పసుపు కొమ్ములు తీసుకురావడానికి తన యొక్క ట్రాక్టర్ తో వచ్చి పసుప కొమ్ములు నింపుకొని తిరిగి వారి గ్రామైన లంబాడిపల్లికి తిరిగి వెళ్తుండగా ప్రమాదవశాత్తు బీబీ రాజ్ పల్లె గ్రామ శివారులో ట్రాక్టర్ అదుపుతప్పి ప్రక్కనే ఉన్న పొలంలో బోల్తాపడగా ట్రాక్టర్ ఇంజన్ మీద పడి లక్ష్మ ణ్ అక్కడికక్కడే మృతి చెందాడు.మృతుడి తల్లి లెంకల మల్లవ్వ ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై కృష్ణ సాగర్ రెడ్డి తెలిపారు.

## పంచాయతీ కార్మికులకు ఇచ్చిన హామీ నిలబెట్టుకోవాలి



**ప్రజాపక్షం/ధర్మపురి :** గ్రామపంచాయతీ కార్మికుల సమస్యల పరిష్కారానికై ఆందోళన చేస్తున్న సందర్భంగా పంచాయతీ కార్మికుల వేతనాల చెల్లింపుతోపాటు రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగుల మాదిరిగా గ్రీన్ చానల్ ద్వారా నేరుగా కార్మికుల అకౌంట్లలో వేతనాలు వేస్తామని స్వయానా రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రకటించి ఏడాది గడిచినా అమలుకు నోచుకోలేదని ఆవేదన వ్యక్తం చేస్తూ,తక్షణం కార్మికుల సమస్యలను పరిష్కరిస్తూ ముఖ్యమంత్రి ప్రకటించాలని విజ్ఞప్తి చేస్తూ సోమవారం తెలంగాణ గ్రామపంచాయతీ ఎంప్లాయిస్,వర్కర్స్ యూనియన్ పక్షాన కార్మిక నేతలు ఎంపిడిఓ కార్యాలయంలో ఎంపిడిఓ రవీందర్,ఎంపిఓ నరేష్ లకు వినతిపత్రం అందజేశారు.గ్రామ పంచాయతీ సిబ్బందినందరినీ 2వ పీఆర్సీ పరిధిలోకి తీసుకురావాలని,గ్రీన్ ఛానల్ ద్వారా వేతనాలు చెల్లించి ఉద్యోగ భద్రత కల్పించాలని వినతిపత్రం లో కోరారు.మల్టీపర్పస్ విధానంతో కార్మికుల శ్రమ దోపిడీని వెంటనే నిలిపివేయాలని,కనీస వేతనం రూ.26 వేలుగా నిర్ణయించాలని,సిబ్బందినందరినీ పర్మినెంట్ చేయాలని,నూతనంగా ఎన్నికైన సర్పంచుల వేధింపులు, కార్మికుల తొలగింపుల పైన చర్యలు తీసుకోవాలని పత్రం ద్వారా కోరారు.పంచాయతీ ఉద్యోగ,కార్మికుల సేవలను గుర్తించి ప్రభుత్వం పైసమస్యలను పరిష్కరించాలని కార్మిక నాయకులు వినతిపత్రం ద్వారా కోరారు.ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్మికుల నేతలు ముడుగం రాజలింగం,సుద్దాల సత్యనారాయణ,లింగయ్య, రాజయ్య,రవీందర్, గంగన్న,శంకర్ లు పాల్గొన్నారు.

## ఆత్మరక్షణకు కరాటే సాధన అవసరం

**ప్రజాపక్షం/సుల్తానాబాద్ :** ఆత్మ రక్షణకు కరాటే సాధన అవసరమని ఇండియన్ పబ్లిక్ పాఠశాల చైర్మన్ మాటేటి సంజీవ్ కుమార్, ప్రిన్సిపల్ కృష్ణప్రియలు అన్నారు. స్థానిక ఇండియన్ పబ్లిక్ పాఠశాల ఆవరణలో ఒకినవ మార్షల్ ఆర్ట్స్ డమీ సంస్థ ఆధ్వర్యంలో పాఠశాల విద్యార్థులకు కరాటే బెల్ట్ గ్రే డింగ్ టెస్ట్ నిర్వహించారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా డిప్యూటీ గ్రాండ్ మాస్టర్ కె వసంత్ కుమార్ చీఫ్ ఎగ్జామినర్, బ్లా క్ బెల్ట్ హాజరయ్యారు.అనంతరం కరాటే బెల్ట్ గ్రేడింగ్ టెస్ట్ లో విజయం సాధించిన క్రీడాకారులకు బెల్ట్ లను సర్టిఫికెట్స్ లను ప్రధానం చేశారు. ఈ సందర్భంగా చైర్మన్ సంజీవ్ కుమార్, ప్రిన్సిపల్ కృష్ణప్రియ మాట్లాడుతూ క్రీడాకారులను అభినందిస్తూ కరాటే, మార్షల్ ఆర్ట్స్ నేర్చుకోవడం వల్ల ఏకాగ్రత, పట్టుదల, మెమొరీ పవర్, సాహసం పెరుగుతుందని,ఆత్మరక్షణకు తోడ్పడుతుందని అన్నారు.గ్రాండ్ మాస్టర్ కే వసంత్ కుమార్ మాట్లాడుతూ చదువుతోపాటు కరాటే, మార్షల్ ఆర్ట్స్ క్రీడలను ప్రోత్సహిస్తున్న ఇండియన్ పబ్లిక్ పాఠశాల యాజమాన్యానికి కృతజ్ఞతలు తెలియజేస్తున్నామని అన్నారు. చిన్న వయసులోనే కరాటే, మార్షల్ ఆర్ట్స్ నేర్చుకోవడం వల్ల మెంటల్ గా స్టామినా కూడా పెరుగుతుందని, రోగాలను దూరం చేస్తుందని,తల్లిదండ్రులు చిన్నారులను ప్రోత్సహించాలని అన్నారు.అనంతరం కరాటే బెల్ట్ గ్రేడింగ్ టెస్ట్ లో విజయం సాధించిన క్రీడాకారులకు బెల్ట్ లను సర్టిఫికెట్స్ లను ప్రధానం చేశారు.ఈ కార్యక్రమంలో కరాటే కోచ్ కనకేష్, పీఈటీలు సత్యం,శివ,సతీష్, మమత ఉపాధ్యాయుని ఉపాధ్యాయులు,తల్లిదండ్రులు,విద్యార్థినీ,విద్యార్థులుపాల్గొన్నారు.

## ఉచిత కంటి వైద్య శిబిరానికి విశేష స్పందన




**ప్రజాపక్షం/గొల్లపల్లి :** పేదలకు మెరుగైన వైద్య సేవలు అందించడమే లక్ష్యంగా లయన్స్ క్లబ్ ఆఫ్ గొల్లపల్లి ఆధ్వర్యంలో కరీంనగర్ రేకుర్తి కంటి ఆసుపత్రి సౌజన్యంతో సోమవారం జగిత్యాల జిల్లా గొల్లపల్లి మండలం కేంద్రంలోని రెడ్డి సంఘం భవనంలో నిర్వహించిన ఉచిత కంటి వైద్య శిబిరానికి విశేష స్పందన లభించింది.ఈ సందర్భంగా లయన్స్ క్లబ్ అధ్యక్షుడు లయన్ ముస్కు కరుణాకర్ రెడ్డి మాట్లాడుతూ ఉదయం తొమ్మిది గంటల నుండి మధ్యాహ్నం ఒంటి గంట వరకు నిర్వహించిన శిబిరంలో గొల్లపల్లి పట్టణంతోపాటు చుట్టుపక్కల గ్రామాల నుండి వచ్చిన దాదాపు 90 మందికి కంటి పరీక్షలతో పాటు బిపి ,షుగర్ పరీక్షలు నిర్వహించగా వీటిలో 35 మందికి కంటి శుక్లాల ఆపరేషన్లు అవసరమున్నట్లు గుర్తించినట్లు క్లబ్ అధ్యక్షులు కరుణాకర్ తెలిపారు.కంటిలో శుక్లాలు ఉండి కంటి చూపు మందలించి ఆపరేషన్ అవసరం ఉన్న 35 మందిని లయన్స్ క్లబ్ ప్రత్యేక బస్సులో రేగుర్తి ఆసుపత్రికి తరలించామని ఆపరేషన్ పూర్తయిన మొదటి రోజు వారి ఊళ్ళకు క్షేమంగా చేర్చడం జరుగుతుంది.ఆపరేషన్ చేయించుకునే వారితోపాటు వారి వెంట వెళ్లే సహాయకులకు కూడా ఉచిత బస్సు ప్రయాణంతో పాటు భోజనం వసతి సౌకర్యాలను కల్పిస్తున్నట్లు కరుణాకర్ రెడ్డి తెలిపారు .ఎటువంటి ఖర్చు లేకుండా పేద ప్రజలు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవడం పట్ల ఆయన హర్షం వ్యక్తం చేశారు.ఈ కార్యక్రమంలో లయన్స్ క్లబ్ ప్రధాన కార్యదర్శి లయన్ నరహరి ,క్లబ్ సభ్యులు వైద్య బృందం స్థానిక నాయకులు,తదితరులు పాల్గొన్నారు.

## శిశువుల మిస్సింగ్‌కు మాకు ఎలాంటి సంబంధం లేదు

### ప్రభుత్వ వైద్యశాల సూపరింటెండెంట్ డాక్టర్ కె శ్రీధర్



**ప్రజాపక్షం/పెద్దపల్లి :** పెద్దరాత్ పల్లి గ్రామంలో శిశువులు మిస్సింగ్ సమాచారం అందిన వెంటనే స్త్రీ శిశు సంక్షేమ శాఖ మరియు వైద్య శాఖ ఉద్యోగులు గ్రామం లో విచారణ జరిపారని,మిస్సింగ్ అయినట్లుగా చెప్పబడుతున్న పిల్లలు వారి తల్లిదండ్రుల వద్ద ఉన్నారని పెద్ద పెల్లి ప్రభుత్వ ఆసుపత్రి సూపర్డెంట్ డాక్టర్ కే శ్రీధర్ తెలిపారు.సోమవారం రోజున ఆసుపత్రిలో ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ శిశువులను,తల్లిదండ్రులను చైల్డ్ వెల్ఫేర్ కమిటీ ముందు ప్రవేశపెట్టడం జరిగిందని, కమిటీ వారి ఆదేశాల ప్రకారం శిశువుల సంరక్షణ నిమిత్తం కరీంనగర్ లోని శిశుగృహ కి తరలించారని, సంఘటన విషయమై పూర్తి వాస్తవాలు తెలుసుకోవడానికి విచారణకు పోలీసు వారికి ఫిర్యాదు చేశామని,ప్రస్తుతం విచారణ జరుగుతున్నది.ఈ సంఘటన కి పెద్దపల్లి మాత శిశు హాస్పిటల్ కి ఎలాంటి సంబంధం లేదనీ,ఏ పేషెంట్ ఎలాంటి సేవలకు హాస్పిటల్ ను సంప్రదించిన ట్రీట్మెంట్ చెయ్యడం మా బాధ్యతనీ, పుట్టిన ప్రతి శిశువును మేము వాళ్ళ పేరెంట్స్ కి అందచేసి సంతకం తీసుకోవడం జరుగుతుందని, పూర్తి రికార్డ్స్ మా దగ్గర ఉన్నాయని ఆయన తెలిపారు.

## ముదిరాజ్ యువతికి సత్కారం



**ప్రజాపక్షం/రామడుగు:** కేంద్ర వ్యవసాయ శాఖ మంత్రి శివరాజ్ సింగ్ చౌహన్ చేతుల మీదుగా ఇటీవల ఢిల్లీలో వ్యవసాయ రంగంలో పిహెచ్డి పట్టా పొంది ఘన సత్కారం పొందిన మండల కేంద్రానికి చెందిన బసరవేణి గౌతమినితెలంగాణ ముదిరాజ్ పోరాట సమితి జిల్లా ప్రధాన కార్యదర్శి కీసర సంపత్ ముదిరాజ్ ఆధ్వర్యంలో సోమవారం ఆమె తల్లిదండ్రులు సుగుణ గంగయ్య సమక్షంలో శాలువా కప్పి ఘనంగా సత్కరించారు. తెలంగాణ రాష్ట్రంలో అత్యధిక సంఖ్యలో ఉన్న ముదిరాజులు అన్ని రంగాలలో రాణించాలని ముదిరాజ్ పేద కుటుంబం నుండి ఉన్నతంగా చదువుకుని యావత్ తెలంగాణ ముదిరాజ్ జాతికి గౌతమి ఆదర్శప్రాయంగా నిలిచారని తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఉపాధ్యక్షులు మామిడి తిరుపతి పురం రాజేశం, ఎరవేణి రామాంజనేయులు జిల్లా కార్యదర్శి బాలంకి మల్లేశం, దిలీప్ కుమార్, జిట్ట వేణి, అంజిబాబు, రాగం లక్ష్మయ్య, రాగం రవి, మహేష్, రాగం కనకయ్య, స్థానిక ముదిరాజ్ కుల సంఘాల నాయకులు పాల్గొన్నారు.

## వార్డు మెంబర్లకు శిక్షణ కార్యక్రమం



**ప్రజాపక్షం/చొప్పదండి:** చొప్పదండి ఎంపిపి కార్యాలయంలో గ్రామ పంచాయతీ వార్డు మెంబర్లకు శిక్షణ నిర్వహిస్తున్నట్లు ఎంపిడివో వేణుగోపాలరావు తెలిపారు. ఈ నెల 23 నుంచి 27 వరకు ఆర్నకొండ, భూపాలపట్నం, చాకుంట, దేశాయిపేట, పెద్ద కురువపల్లి, మంగళపల్లి, రాగంపేట, రేవెల్లి, మార్చి 2 నుంచి 7 వరకు చిట్యాలపల్లి, గుమ్లాపూర్, కాట్నపల్లి, కొలిమికుంట, కోనేరుపల్లి, రుక్మాపూర్, సాంబయ్యపల్లి, వెదురుగుట్ట సభ్యులకు శిక్షణ ఉంటుందని తెలిపారు. కార్యక్రమంలో మండల పంచాయతీ అధికారి రాజగోపాల్, శిక్షణ ట్రైనర్లు వహేజ్, వెంకటేశ్వర్ రావు, కిషోర్, పంచాయతీ కార్యదర్శులు, కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు.

## రైతు సమస్యలపై తహసీల్దార్‌కు వినతి



**ప్రజాపక్షం/కథలాపూర్ :** మండల కేంద్రంలో బిజెపి అధ్యక్షులు మారుతీ, కిసాన్ మోర్చా అధ్యక్షులు గోపాల్ రెడ్డి ల ఆధ్వర్యంలో రైతు భరోసా నిధులు విడుదల చెయ్యాలని,వానాకాలం మొక్కజొన్న డబ్బులు ఇవ్వాలని,వేసవి లో మొక్కజొన్న కొనుగోలు కేంద్రాలు తెరవాలని,రెండు లక్షలు రుణమాఫీ చెయ్యాలని తహసీల్దార్ కు వినతి పత్రం అందజేశారు.ఈ కార్యక్రమం లో బిజెపి నాయకులు వెంకటేశ్వర్ రావు,రవి,మహేష్, ప్రతాప్,తదితరులు పాల్గొన్నారు.

## మస్కట్ నుంచి బొమ్మెనకు చేరిన వలస జీవి మృతదేహం

**ప్రజాపక్షం/కథలాపూర్ :** కథలాపూర్ మండలం బొమ్మెన గ్రామానికి చెందిన లోలపు శ్రీనివాస్ (40) అనే వ్యక్తి మస్కట్ దేశంలో అనారోగ్యంతో మూడు రోజుల క్రితం మృతి చెందగా మృతదేహం సోమవారం ఇంటికి చేరింది.శ్రీనివాస్ ఉపాధి నిమిత్తం 3 నెలల క్రితం మస్కట్ దేశం వెళ్లారు. అక్కడ కంపెనీలో పని చేస్తున్న క్రమంలో అనారోగ్యానికి గురయ్యారు.ఆస్పత్రిలో చేర్పించగా చికిత్స పొందుతూ మృతి చెందరన్నారు.మృతదేహం ఇంటికి రావడంతో గ్రామంలో విషాదం నెలకొంది.

## తాటి,ఈత చెట్లు కూల్చిన వారిపై చర్యలు

**ప్రజాపక్షం/ముత్తారం :** తాటి, ఈత చెట్లను కూల్చివేసి తమ ఉపాధిని తెబ్బతీసిన వారిపై చర్యలు తీసుకోవాలని పెద్దపల్లి జిల్లా ముత్తారం మండలం పారుపల్లి గౌడ కులస్తులు సోమవారం ఒక ప్రకటన ద్వారా డిమాండ్ చేశారు.అవునుపారుపల్లి గ్రామానికి చెందిన కొంతమంది వ్యక్తులు ఎక్స్‌కవేటర్ సాయంతో ఈత చెట్లు,తాటి చెట్లను ఎలాంటి అనుమతులు లేకుండా అకారణంగా తొలగించారని, వారిపై చర్యలు తీసుకోవాలని గౌడ కులస్తులు ఒక ప్రకటన ద్వారా కోరుతున్నారు.

## చికిత్స కోసం ఒక లక్ష ఎల్‌ఓసి అందజేత



**ప్రజాపక్షం/ముత్తారం :** తెలంగాణ రాష్ట్ర ఐటి శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు సీఎంఆర్‌ఎఫ్ ద్వారా పెద్దపల్లి జిల్లా ముత్తారం మండలం ఖమ్మంపల్లి గ్రామానికి చెందిన సోమిశెట్టి వెంకటేశం కి ఒక లక్ష రూపాయలు విలువ గల ఎల్ఓసి చెక్కును మంజూరు చేయించి బాధితులకు అందించారు.ఖమ్మంపల్లి గ్రామానికి చెందిన సోమిశెట్టి వెంకటేశంకి అనారోగ్య వైద్య చికిత్సకు సంబంధించిన నిమ్స్ ఆసుపత్రి లో అనారోగ్యంతో చికిత్స పొందుతున్నట్లు వారికి సహాయం కొరకు మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు కి తెలుపగా వెంటనే సీఎంఆర్‌ఎఫ్ ద్వారా వైద్య ఖర్చుల నిమిత్తం వీరికి ఒక లక్ష రూపాయల ఎల్‌ఓసి మంజూరు చేయించి మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు ఆస్పత్రి సహాయకులు హైదరాబాద్ లోని మంత్రి క్యాంపు కార్యాలయంలో అందచేయడం జరిగింది.చికిత్స కోసం చెక్కును మంజూరు చేపించి అండగా నిలిచినా మంత్రి శ్రీధర్ బాబు కి బాధితుడి కుటుంబ సభ్యులు కృతజ్ఞతలు తెలిపారు.

## రోడ్డుకు ఉన్న ఆక్రమణలు తీయండి..

**ప్రజాపక్షం/ఎల్లారెడ్డిపేట:**రోడ్డుకు అడ్డుగా ఉన్న ఆక్రమణలు తొలగించాలని పలుమార్లు ఆదేశించినా వినడం లేదని మండలంలోని గొల్లపల్లి పాలకవర్గం రంగంలోకి దిగారు .స్వయంగా వెల్లి అక్రమ కట్టడాలను తొలగించాలని దుకాణం దారులకు పదిహేను రోజులకింద చెప్పినోటీసులు ఇచ్చామని అన్నారు. వినకుండా అశ్రద్ధ చేయడమేంటని ప్రశ్నించారు.మరోసారి రోడ్డు ఆక్రమణలు చేసి వ్యాపారం కొనసాగిస్తే చట్టపరంగా చర్యలు తీసుకుంటామని సర్పంచ్ రమేష్‌గౌడ్ అన్నారు.

## కరెంటు సమస్య పరిష్కారం

**ప్రజాపక్షం/ముస్తాబాద్:** ముస్తాబాద్ మండలం బదనకల్ గ్రామంలో కొన్ని సంవత్సరాల నుండి ఉన్న కరెంటు ట్రాన్స్ఫారం ఎర్త్ సమస్యను గ్రామ ప్రజలు సర్పంచ్ దృష్టికి తీసుకు వెళ్లడంతో వెంటనే స్పందించిన సర్పంచ్ చిగురు నరేష్ సోమవారం కరెంట్ లైన్ మెన్‌లతో మాట్లాడి ట్రాన్స్ఫారంకు ఎర్తైన్ ఫీడ్ చేయించి సమస్యను పరిష్కరించారు.

# పేదింటి ఆడబిడ్డలకు వరం కళ్యాణ లక్ష్మి

### పెద్దపల్లి శాసనసభ్యుడు చింతకుంట విజయ రమణారావు




**ప్రజాపక్షం/సుల్తానా-బాద్:**పేదింటి ఆడబిడ్డలకు కళ్యాణ లక్ష్మి ఒక వరం లాంటిది అని పెద్దపెల్లి శాసనసభ్యులు చింతకుంట విజయ రమణారావు అన్నారు. సోమవారం ఎమ్మెల్యే నివాసంలో ఎలిగేడు మండలంలోని పలు గ్రామాలకు చెందిన 28 మంది లబ్ధిదారులకు 28,0 3, 24 8 / లక్షల రూపాయల కళ్యాణ లక్ష్మి షాది ముబారక్ చె క్కులను పెద్దపల్లి శాసనసభ్యులు శ్రీ. చింతకుంట విజయరమణా రావు పంపిణీ చేశారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే విజయ రమణా రావు మాట్లాడుతూ2013 14 సంవత్సరంలో తాను శాసనసభ్యుడిగా ఉన్న సమయంలోనే అ ప్పటి కాంగ్రెస్ ప్రభుత్వం ముఖ్యమంత్రి కిరణ్ కుమార్ రె డ్డి ఈ పథకాన్ని ప్రవేశపెట్టారని అన్నారు. గతంలో ప్రవేశపెట్టిన ఈ పథకాన్ని బి.ఆర్.ఎస్ ప్రభుత్వం కొనసాగించి ఒది తప్ప పథకం వారిది కాదని అన్నారు. ఎలిగేడు మ ండలంలో 12 సర్పంచ్ లు ఉంటే 11 కాంగ్రెస్ సర్పంచ్లు గెలిచారని పెద్దపల్లి,సుల్తానాబాద్ మున్సిపల్ లో 13 కాంగ్రెస్ రెబల్ తో కలిపి పెద్దపల్లిలో 31 మంది అభ్యర్థులు రెబల్ తో సహా గెలుపొందారని అన్నారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలో తెలంగాణ రాష్ట్రం సస్యశ్యామలం అయ్యేవిధంగా పాలన కొనసాగుతుందని రైతులకు పెద్దపీట వేస్తున్నామని పేర్కొన్నారు.ప్రజలందరూ కాంగ్రెస్ పాలనలో సుభిక్షంగా ఉన్నారని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో పలు గ్రామాల సర్పంచ్ లు,ఉపసర్పంచ్ లు,మండల పార్టీ అధ్యక్షులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు,మహిళలు, పాల్గొన్నారు.

# పెద్దపల్లి చైర్మన్‌కి టిఎన్‌జిఒ నేతల ఘన సన్మానం



**ప్రజాపక్షం/పెద్దపల్లి:** ఇటీవల జరిగిన మున్సిపల్ ఎన్నికల్లో పోటీ చేసి పెద్దపల్లి మున్సిపాలిటీ చైర్మన్ గా ఎన్నికైన నూగిళ్ల మల్లయ్య ను టీఎన్జీఓ సంఘ భాద్యులు మర్యాద పూర్వకంగా కలిసి గజమాల , శాలువాతో సత్కరించడం జరిగింది. ఈ సందర్భంగా నూగిళ్ళ మల్లయ్య మాట్లాడుతూ ప్రభుత్వ ఉద్యోగులందరూ ప్రజా సంక్షేమ పథకాలను ప్రజలకు సకాలంలో పారదర్శకంగా అందివ్వాలని మరియు ఉద్యోగుల సమస్యలకు పరిష్కారం చూపే టీఎన్జీఓ సంఘానికి బాసటనివ్వాలని పిలుపునిచ్చారు. అలాగే ఈ సందర్భంగా టిఎన్జీఓ పెద్దపల్లి జిల్లా అధ్యక్షులు మరియు ఉద్యోగ సంఘాల జే ఏ సి చైర్మన్ బొంకూరి శంకర్ మాట్లాడుతూ నిత్యం ప్రజలలో మమేకమై ఉండే వ్యక్తి మున్సిపాలిటీ చైర్మన్ గా బాధ్యతలు స్వీకరించడం నగర అభివృద్ధికి మరియు ప్రజల సంక్షేమానికి ఎంతగానో ఉపయోగపడుతుందని, కష్టపడి భాధ్యతగా పని చేసే ఉద్యోగులు పెద్దపల్లి జిల్లాలో ఉన్నందుకు పెద్దపల్లి జిల్లా ఇంత అభివృద్ధి చెందిందని, భవిష్యత్తులో మరింత మెరుగైన అభివృద్ధి కోసం ఉద్యోగులు అనుక్షణం ముందుంటారని ఉద్యోగుల తరపున హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో వైస్ ప్రెసిడెంట్ ఎడ్ల కొమురయ్య, పట్టణ అధ్యక్షులు అయిరెడ్డి సందీప్ రెడ్డి, మహేందర్ రెడ్డి, ప్రేమ్ సాగర్, మనోహర్ రెడ్డి, పురుషోత్తం రెడ్డి, అరుణ్, శ్రీనివాస్,మధుకిరణ్, తదితరులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో నృత్య శిక్షణ ప్రారంభం




**ప్రజాపక్షం / కాగజ్‌నగర్ :**కాగజ్‌నగర్ ప్రభుత్వ డిగ్రీ కళాశాలలోని మహిళా సాధికార విభాగం ఆధ్వర్యంలో విద్యార్థులకు నృత్యంలో సర్టిఫికేట్ కోర్సు ప్రారంభించినట్లు కళాశాల ప్రిన్సిపాల్ కె. శ్రీదేవి తెలిపారు. సోమవారం కళాశాలలో ఏర్పాటు చేసిన ఈ కార్యక్రమంలో ఆమె మాట్లాడుతూ ప్రముఖ డ్యాన్స్ మాస్టర్ సుధాకర్ నేతృత్వంలో 15 రోజుల పాటు విద్యార్థులకు శాస్త్రీయ, జానపద విభాగాల్లో శిక్షణ ఇవ్వనున్నట్లు వెల్లడించారు. విద్యార్థులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. మహిళా సాధికారత విభాగం ఇన్చార్జ్ బి. రోజ్ మేరి మాట్లాడుతూ ఈ శిక్షణ కోసం 50 మంది విద్యార్థులు పేర్లు నమోదు చేసుకున్నారని తెలిపారు. విద్యార్థులు క్రమం తప్పకుండా హాజరై నృత్యంలోని మెలకువలు నేర్చుకోవాలని కోరారు. చదువుతో పాటు ఇలాంటి కళలలో నైపుణ్యం సాధించడం విద్యార్థుల వ్యక్తిత్వ వికాసానికి తోడ్పడుతుందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో వైస్ ప్రిన్సిపాల్ డా. డి. లక్ష్మి నరసింహం, అకడమిక్ కో ఆర్డినేటర్ డి. జనార్ధన్, ఐక్యూఏసీ కోఆర్డినేటర్ డా. ఇ. శారద, అధ్యాపకులు ఎం. రాజేశ్వర్, డా. వి. దేవెందర్, బి. వెంకటేశం పాల్గొన్నారు.

# పర్యావరణ పరిరక్షణకు మట్టి పాత్రలే శ్రేయస్కరం

**ప్రజాపక్షం / సిర్పూర్ టి :**ప్లాస్టిక్ వినియోగం వల్ల పర్యావరణ కాలుష్యం పెరిగి క్యాన్సర్ వంటి వ్యాధులు విస్తరిస్తున్నాయని జాతీయ హరిత దళం జిల్లా కోఆర్డినేటర్ కటకం మధుకర్ ఆందోళన వ్యక్తం చేశారు. జాతీయ సైన్స్ దినోత్సవం సందర్భంగా సోమవారం వేంపల్లి జిల్లా పరిషత్ సెకండరీ పాఠశాలలో మట్టి పాత్రల తయారీపై వర్క్ షాప్ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆరోగ్యకర జీవన విధానానికి, పర్యావరణ రక్షణకు మట్టి పాత్రల వినియోగమే ఉత్తమ ప్రత్యామ్నాయమని పేర్కొన్నారు. రిసోర్స్ పర్సన్ అట్కాపురి శ్రావణ్ ఆధ్వర్యంలో విద్యార్థులకు మట్టి పాత్రల తయారీపై ప్రాయోగిక శిక్షణ ఇచ్చారు. చక్రంపై మట్టి ముద్దను ఆకారంలోకి తేవడం వంటి అంశాలను వివరించగా, విద్యార్థులు ఉత్సాహంగా పాల్గొని స్వయంగా పాత్రలను తయారు చేశారు. ఇటువంటి కార్యక్రమాలు విద్యార్థుల్లో సృజనాత్మకతతో పాటు పర్యావరణంపై బాధ్యతను పెంచుతాయని పాఠశాల ప్రధానోపాధ్యాయులు తెలిపారు. విద్యార్థులు ప్రకృతి స్నేహపూర్వక జీవనశైలిని అలవాటు చేసుకోవాలని ఈ సందర్భంగా సూచించారు. కార్యక్రమంలో ప్రకాష్, లక్ష్మీ నారాయణ, ఓం ప్రకాష్, శాంతి కుమార్, శ్రీనివాస్, సిఆర్‌పి రమేష్ పాల్గొన్నారు.

## కుట్టు మిషన్ శిక్షణతో మహిళలకు స్వయం ఉపాధి



**ప్రజాపక్షం/ముత్తారం :** ఉచిత కుట్టు మిషన్ శిక్షణతో మహిళలకు స్వయం ఉపాధి కలుగుతుందని,ఈ ఉచిత కుట్టు మిషన్ శిక్షణనుమహిళల యువతులందరూ ఉచిత కుట్టు శిక్షణను సద్వినియోగం చేసుకొని స్వయం ఉపాధి పొందాలని మాజీ ఎంపీపీ, సర్పంచ్ అత్తె చంద్రమౌళి సూచించారు.పెద్దపల్లి జిల్లా ముత్తారం మండలం లోని లక్కారం గ్రామంలో డీఆర్డీవో, సెర్ప్, ఎలీఫ్ సంస్థ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ఉచిత కుట్టు శిక్షణ కేంద్రాన్ని సర్పంచ్ ప్రారంభించి మాట్లాడారు.మహిళల యువతులకు ఉపాధి కల్పించాలనే లక్ష్యంతోనే ఉచిత కుట్టు శిక్షణ కేంద్రాన్ని ఏర్పాటు చేయడం జరుగుతుందని అన్నారు.ఈ కార్యక్రమంలో వార్డు సభ్యులు సింధూర కోమలత కొమురయ్య,మహిళా అధ్యక్షురాలు రాజమణి,సి.ఎ లలిత తో పాటు అధిక సంఖ్యలో మహిళలు పాల్గొన్నారు.

## సిఎం సహాయనిధి చెక్కుల పంపిణీ



**ప్రజాపక్షం /ముస్తాబాద్ :** ప్రజా పాలనలో బాగంగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఎన్నో సంక్షేమ పథకాలను బడుగు బలహీన వర్గాలకు అందిస్తున్నారు అన్నారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు ఎల్లా బాల్రెడ్డి మాట్లాడుతూ పేద ప్రజలకు కార్పొరేట్ స్థాయి వైద్యాన్ని ప్రభుత్వం అందిస్తుంది అన్నారు అలా కొన్ని కానీ పక్షం లో సీఎం సహాయనిది ఇస్తూ వాళ్ళకి ఆర్థిక భరోసా ఇస్తున్నాము అన్నారు. ఈ కార్యక్రమంలో ఉపసర్పంచ్ విజయ్ రెడ్డి,రంజాన్ నరేష్, తాళ్ళపల్లి శ్రీనివాస్ గౌడ్, మిడిదొడ్డి భాను, మహేందర్ రెడ్డి, ఉచ్చిడి బాల్ రెడ్డి,తదితరులు పాల్గొన్నారు.

## అర్ధరాత్రి స్కూటీ అదుపుతప్పి యువకుడి మృతి

**ప్రజాపక్షం /జగిత్యాల రూరల్ :** అర్ధరాత్రి జగిత్యాల నుంచి ఇంటికి వెళ్తున్న క్రమంలో ధరూర్ గ్రామంలో శివారులో స్కూటీ అదుపుతప్పి కింద పడిపోవడంతో తలకు తీవ్ర గాయాలతో మృతి చెందిన యువకుడు. జగిత్యాల రూరల్ పోలీసులు తెల్లిపిన వివరాలు తారకరామానగర్ కు చెందిన జెల్ల అనుదీప్ 35 సం జగిత్యాలలోని గ్రూపు ఫైనాన్స్ కంపెనీ మేనేజర్ గా పనిచేస్తున్నాడు. ఆదివారం పని నిమిత్తం జగిత్యాలకు తన హీరో స్కూటీ డియో పై జగిత్యాలకు వచ్చి తిరిగి తారకరామానగర్ క్రమంలో రాత్రి 11:40 గంటలకు ధరూర్ గ్రామంలోని కుబోటో ట్రాక్టర్ షోరూమ్ సమీపంలోని రోడ్డుపై తాను నడుపుకుంటూ వెళుతున్న స్కూటీ అదుపుతప్పి కింద పడిపోవడంతో తలకు బలమైన గాయమై జగిత్యాల ప్రభుత్వ ఆసుపత్రికి తరలించగా 12:03 నిమిషాలకు చనిపోయినాడని మృతుని తండ్రి జెల్లా రవీందర్ ఫిర్యాదు మేరకు జగిత్యాల రూరల్ పోలీసు వారు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నారు.

## సోమేశ్వర సన్నిధిలో భక్తులకు అన్నదానం

**ప్రజాపక్షం /మల్లాపూర్ :** అతి పురాతన ఆలయంగా విరజిల్లుతున్న శ్రీ కనకసోమేశ్వర కొండపై వెలిసిన స్వామివారిని సోమవారం భక్తులు పెద్ద మొత్తంలో దర్శించుకుని ప్రత్యేక పూజలు జరిపించారు.పవిత్ర కోనేటిలో పుణ్య స్నానాలు ఆచరించి స్వామివారిని దర్శించుకుని మొక్కులను చెల్లించుకున్నారు. స్వామివారిని దర్శించుకున్న భక్తులకు కొండ కింద గ్రామానికి చెందిన దాతలు తుమ్మనపల్లి విష్ణు గీతారాణి దంపతులు అన్నదాన కార్యక్రమాన్ని జరిపించారు.ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ చిట్యాల లక్ష్మణ్, ఆలయ కమిటీ చైర్మన్ సంఘ రాజన్న,సభ్యులు ముష్కరి రమేష్,హనుమాన్ దీక్ష స్వాములు భక్తులు, తదితరులు పాల్గొన్నారు.

# నిర్మల్ గురుకులు పాఠశాలలో అక్రమ నియామకాలు

## విచారణ కోరుతూ అదనపు కలెక్టర్‌కు టి.జి.వి.పి వినతి



**ప్రజాపక్షం/నిర్మల్ టౌన్ :** నిర్మల్ సోఫీ నగర్‌లోని సాంఘిక సంక్షేమ గురుకుల పాఠశాల, జూనియర్ కళాశాల (బాలికల)లో కాంట్రాక్టు ఉద్యోగ నియామకాల్లో భారీ అక్రమాలు చోటుచేసుకున్నాయని తెలంగాణ విద్యార్థి పరిషత్(టి.జి.వి.పి) ఆరోపించింది.ఈ విషయమై సోమవారం నాడు నిర్మల్ అదనపు కలెక్టర్ ఫైజాన్ అహ్మద్ ని కలిసి టి.జి.వి.పి రాష్ట్ర ఆర్గనైజింగ్ సెక్రటరీ,ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లా అధ్యక్షుడు కొట్టూరి ప్రవీణ్ కుమార్ వినతిపత్రం సమర్పించారు.ఈ సందర్భంగా ప్రవీణ్ కుమార్ మాట్లాడుతూ.సదరు పాఠశాలలో సోషల్ పి.జి.టి గా విధులు నిర్వహిస్తున్న ఎన్.మేరీ మార్గరెట్ తన భర్త సురేష్‌ను కంప్యూటర్ ఆపరేటర్‌గా నియమించుకున్నారని,ఇది స్పష్టంగా అధికార దుర్వినియోగమైనని పేర్కొన్నారు.ఎటువంటి నోటిఫికేషన్ ఇవ్వకుండా,ప్రభుత్వ నిబంధనలు,పారదర్శకతను పాటించకుండా ఈ నియామకం జరిగిందని ఆయన మండిపడ్డారు.ఈ అక్రమ నియామకంపై ప్రిన్సిపాల్‌ను వివరణ కోరగా,ఆమె బాద్యతారహితంగా ఏజెన్సీని వెళ్లి అడగమని హాస్యాస్పదంగా సమాధానం ఇచ్చారని విమర్శించారు.నిబంధనల ఉల్లంఘన తెలిసి కూడా సదరు వ్యక్తిని విధుల్లోకి తీసుకున్న ప్రిన్సిపాల్ పై తక్షణమే కఠిన చర్యలు తీసుకోవాలని,ఆమెను సస్పెండ్ చేయాలని డిమాండ్ చేశారు.అంతేకాకుండా,కంప్యూటర్ ఆపరేటర్‌గా చేరిన వ్యక్తి ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లాకు చెందిన వారు కాకపోవడం స్థానిక నిరుద్యోగులకు జరుగుతున్న అన్యాయమని ఆవేదన వ్యక్తం చేశారు. తక్షణమే ఆ ఉద్యోగిని విధుల నుండి తొలగించి, ఉమ్మడి జిల్లాకు చెందిన అర్హులైన నిరుద్యోగ మహిళలకు ఆ అవకాశం కల్పించాలని కోరారు. చట్టవిరుద్ధంగా వ్యవహరిస్తూ,నిబంధనలకు తిలోదకాలు ఇచ్చిన సదరు నియామక ఏజెన్సీని వెంటనే రద్దు చేయాలని అదనపు కలెక్టర్‌కు విన్నవించారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ విద్యార్థి పరిషత్ నాయకులు,కార్యకర్తలు పాల్గొన్నారు.

## కల్యాణలక్ష్మి, షాదీ ముబారక్ చెక్కులు ఎమ్మెల్యే పంపిణీ



**ప్రజాపక్షం/బైంసా :** కుభీర్ మండల కేంద్రంలోని రైతు వేదికలో సోమవారం నిర్వహించిన కార్యక్రమంలో కల్యాణలక్ష్మి, షాదీ ముబారక్ పథకాల కింద 162 మంది లబ్ధిదారులకు చెక్కులను పంపిణీ చేశారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ఆడబిడ్డల వివాహాల సందర్భంగా తల్లిదండ్రులకు ఎంతో ఆసరాగా నిలుస్తున్నాయని తెలిపారు.అర్హులైన ప్రతి ఒక్కరూ ప్రభుత్వ సంక్షేమ పథకాలను సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఆయా గ్రామాల సర్పంచులు, మండల నాయకులు,ప్రజాప్రతినిధులు, అధికారులు, లబ్ధిదారులు పాల్గొన్నారు.

## రోడ్డు నియమాలే ప్రాణ రక్షణకు మార్గం

**ప్రజాపక్షం/మామడ :** రోడ్డు నిబంధనలు కచ్చితంగా పాటిస్తేనే ప్రమాదాలను పూర్తిగా నివారించవచ్చని ఏఎస్పీ సాయికిరణ్ తెలిపారు.“ అరైవ్ అలైవ్‌బ్యూ2)కార్యక్రమం లో భాగంగా సోమవారం మామడ మండలంలోని లింగాపూర్ గ్రామంలో నిర్వహించిన రోడ్డు భద్రత అవగాహన కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు.ఈ సందర్భంగా మాట్లాడుతూ వాహనదారులు ట్రాఫిక్ నియమాలను తప్పనిసరిగా పాటించాలని,మద్యం సేవించి వాహనాలు నడపరాదని,హెల్మెట్ లేకుండా ద్విచక్ర వాహనాలు నడపడం ప్రమాదకరమని సూచించారు.ప్రతి ఒక్కరూ బాధ్యతాయుతంగా వ్యవహరిస్తేనే రోడ్డు ప్రమాదాలను తగ్గించవచ్చని ఆయన అన్నారు. కార్యక్రమంలో పోలీసులు,గ్రామస్థులు పాల్గొన్నారు.

## మామడ మండల వార్డు సభ్యులకు శిక్షణ

ప్రజాపక్షం/మామడ : మామడ మండలంలోని గ్రామ పంచాయతీలకు నూతనంగా ఎన్నికైన వార్డు సభ్యులకు మంగళవారం మంచి శిక్షణ ఇవ్వనున్నట్లు ఎంపీఓ లింగాల హరికృష్ణ తెలిపారు.మండల రైతు వేదికలో జరిగే ఈ కార్యక్రమల్లో పంచాయతీరాజ్ చట్టం,గ్రామ పరిపాలన, బాధ్యతలపైఅవగాహన కల్పిస్తామని పేర్కొన్నారు. తొలి విడతగా ఈ నెల24 నుంచి 28 వరకు 12 పంచాయతీలకు చెందిన 107 మంది సభ్యులకు శిక్షణ ఉంటుందన్నారు.ఈ అవకాశాన్ని ప్రతి ఒక్క సభ్యులు సద్వినియోగం చేసుకుని తన యొక్క విధులను తెలుసుకోవాలని కోరారు.

## వంద శాతం ఇంటి పన్ను వసూలు చేయాలి

**ప్రజాపక్షం/మందమర్రి:**మండలంలోని పొన్నారం గ్రామ పంచాయతీలో ఫిబ్రవరి 25 నాటికి వంద శాతం ఇంటి పన్ను వసూలు పూర్తి చేయాలని మండల పంచాయతీ అధికారి ఎం. సత్యనారాయణ ఆదేశించారు. సోమవారం ఆయన పొన్నారం గ్రామ పంచాయతీని ఆకస్మికంగా సందర్శించి పరిపాలన, ఆదాయ వసూళ్లు, పారిశుద్ధ్యంపై సమీక్ష నిర్వహించారు. ఆయన మాట్లాడుతూ పెండింగ్‌లో ఉన్న ట్రేడ్ లైసెన్సులను తక్షణమే రెన్యువల్ చేయించాలని స్పష్టం చేశారు. నిధుల కింద ఉన్న పెండింగ్ బిల్లులను చెల్లించాలని, ఆర్‌టిఐ దరఖాస్తులకు ఆలస్యం లే కుండా సమాచారం అందించాలని సూచించారు.

## వార్డ్ కౌన్సిలర్స్‌తో కలిసి పారిశుద్ధ్య పనులపై పర్యవేక్షణ..

### పలు వార్డులలో మున్సిపల్ చైర్మన్ తూమొల్ల దత్త్రాత్రి



**ప్రజాపక్షం/బైంసా:** బైంసా పట్టణంలో సోమవారం 6,19 ఇలా పలు వార్డులలో మున్సిపల్ చైర్మన్ తూమొల్ల దత్త్రాత్రి సంబందిత వార్డ్ కౌన్సిలర్స్‌తో కలిసి పారిశుద్ధ పనులపై పర్యవేక్షణ గావించారు.లు సమస్యలను ప్రజలు తమ దృష్టికి తెగా,15 రోజుల కాల వ్యవదిలోనే సమస్యలు పరిష్కారం అయ్యే విధంగా కృషి చేస్తానని ప్రజలకు భరోసా కల్పించారు.చెత్తాచెదారంతో వున్నా ప్రదేశాన్ని పారిశుధ్ధంగా చేస్తానని హామీ ఇచ్చారు.అయితే గత ఏడాది కాలంగా పెండింగ్ లో వున్నా పనులకు నూతనంగా ఎన్నికైన చైర్మన్,పాలకవర్గం అవిశ్రాంతత లేకుండా వాడవాడలా ప్రజల సమస్యలను తెలుసుకొని,వాటిని తీర్చడానికి శ్రమిస్తున్నారు.ప్రజా సమస్యలను తెలుసుకుని వాటి పరిష్కార మార్గం వైపు అడుగులు వేస్తున్నారు.

## దిలావర్‌పూర్‌లో డిఎల్‌పిఒ పర్యటన



**ప్రజాపక్షం/దిలావర్పూర్ :** సర్పంచ్ ఎన్నికల అనంతరం తొలిసారిగా దిలావర్‌పూర్ గ్రామాన్ని సందర్శించిన డీఎల్పీఓ లింగయ్య కు గ్రామ సర్పంచ్ పాల్దె అక్షర అనిల్,ఉప సర్పంచ్ నడుకుడ సుఖేష్,ఎంపీఓ గోవర్ధన్ ఘన స్వాగతం పలికి సన్మానించారు.ఈ సందర్భంగా ఆయన ముదిరాజ్ సంఘ భవన నిర్మాణ స్థలాన్ని పరిశీలించి పనుల పురోగతిపై వివరాలు తెలుసుకున్నారు.గ్రామంలో పందుల సమస్యపై స్థానిక యజమానులతో మాట్లాడిన డీఎల్పీఓ,పందుల వల్ల ప్రజలు అనారోగ్య సమస్యలు ఎదుర్కొంటున్నారని పేర్కొన్నారు. ప్రజల ఆరోగ్యాన్ని దృష్టిలో ఉంచుకుని పందులను త్వరితగతిన నియంత్రించే చర్యలు తీసుకోవాలని సూచించారు.ఈ పర్యటనలో పంచాయతీ సెక్రటరీ మహేందర్,వార్డు సభ్యులు అనిల్‌తో పాటు పంచాయతీ సిబ్బంది నాగరాజు, రంజిత్, సాయి, పందరి, నారాయణ తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా ముగిసిన ఇలేగాం జాతర ఉత్సవాలు

**ప్రజాపక్షం/బైంసా:** బైంసా మండలం లోని ఇలేగాం గ్రామంలో సోమవారం బాపూజీ మహారాజ్ జాతర ఉత్సవాలు ఘనంగా ముగిసాయి.అది,సోమవారాల్లో రెండు రోజుల పాటు ఈ ఉత్సవాలు జరిగాయి. జాతర కు మహారాష్ట్ర తో పాటు పరిసర గ్రామాల నుండి భక్తులు తరలి వచ్చారు. ఎమ్మెల్యే పవార్ రామారావ్ పటేల్ బాపూజీ మహారాజ్ ఆలయంలో పూజలు నిర్వహించారు.సంస్థాన్ ఆధ్వర్యంలో ఎమ్మెల్యే ను ఘనంగా స్వాగతించి,తీర్థ ప్రసాదాలు అందజేశారు.జాతర లో వెలిసిన దూకాణాలు రంగుల రాట్నలతో జాతర కళ కొట్టొచ్చినట్లు ఆగుపడింది. రెండు రోజుల పాలు సంస్థాన్ కమిటీ ఆధ్వర్యంలో భక్తులకు ప్రసాద వితరణ చేపట్టారు.ఎమ్మెలే వెంట బిజెపి పట్టణ అధ్యక్షుడు రావుల రాము,మాజీ ఎం.పి.పి.రజాక్,బిజెపి మండల అధ్యక్షురాలు దేగాం సర్పంచ్ సిరం సుష్మరెడ్డి,మహాగాం సర్పంచ్ రాకేష్,స్థానిక సర్పంచ్ సిరం రాజమణి శ్రీనివాస్,నాయకులు గంగప్రసాద్,లింగన్న,ఉప సర్పంచ్ శ్రీనివాస్,ప్రముఖ పూజరులు బాబ్బ మహారాజ్, ప్రకాష్, బేలె, ప్రముఖ వైద్యులు సుధాకర్,గ్రామ పెద్దలు ఉన్నారు.

## రాష్ట్ర స్థాయి కరాటే పోటీల్లో నవోదయ విద్యార్థుల ప్రతిభ



**ప్రజాపక్షం / మందమర్రి:**మందమర్రి పట్టణంలోని కృష్ణ గార్డెన్‌లో మాన్య మార్షల్ ఆర్ట్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో నిర్వహించిన తెలంగాణ రాష్ట్ర స్థాయి ఓపెన్ కరాటే చాంపియన్‌షిప్ పోటీల్లో లత నవోదయ సైనిక్ స్కూల్ విద్యార్థులు అద్భుత ప్రదర్శన కనబరిచారు. ఈ పోటీల్లో పలువురు విద్యార్థులు బహుమతులు కైవసం చేసుకుని పాఠశాలకు, పట్టణానికి పేరు తెచ్చారు. ఈ సందర్భంగా సోమవారం పాఠశాలలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ప్రతిభ చాటిన విద్యార్థులను ప్రత్యేకంగా అభినందించారు. పాఠశాల ప్రిన్సిపాల్ లత నాగరాజు మాట్లాడుతూ తమ విద్యాసంస్థలో విద్యతో పాటు క్రీడలకు సమాన ప్రాధాన్యత ఇస్తున్నట్లు తెలిపారు. విద్యార్థుల సమగ్ర అభివృద్ధి లక్ష్యంగా శారీరక దారుఢ్యం, మానసిక స్థైర్యం పెంపొందించే క్రీడలను ప్రోత్సహిస్తున్నామని, కరాటే వంటి యుద్ధకళలు నేర్చుకోవడం ద్వారా విద్యార్థుల్లో క్రమశిక్షణ, ఆత్మవిశ్వాసం పెరుగుతాయని వివరించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు, విద్యార్థులు, తల్లిదండ్రులు పాల్గొన్నారు.

## ఫిజికల్ సైన్స్ టాలెంట్ టెస్ట్‌లో విద్యార్థుల ప్రతిభ

### రాష్ట్ర స్థాయికి ముగ్గురి ఎంపిక

**ప్రజాపక్షం/నిర్మల్ టౌన్ :** నిర్మల్ జిల్లా కేంద్రంలోని శాంతినగర్ జేవీఎన్ఆర్ పాఠశాలలో జిల్లా విద్యాశాఖ,ఫిజికల్ సైన్స్ టీచర్స్ ఫోరం ఆధ్వర్యంలో నిర్వహించిన జిల్లా స్థాయి ఫిజికల్ సైన్స్ టాలెంట్ టెస్ట్ విద్యార్థుల ఉత్సాహనడుమ ముగిసింది.8,9 తరగతుల విద్యార్థులకు నిర్వహించిన ఈ ఫోటీలకు జిల్లా విద్యాశాఖధికారి (డిఈఓ)దర్శనం భోజన్న ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు.ఇటువంటి టాలెంట్ టెస్టుల ద్వారా విద్యార్థుల్లో సైన్స్ పట్ల మక్కువ పెరగడమే కాకుండా,కఠినతరమైన అంశాల పైన నైపుణ్యం వస్తుందని ఆయన పేర్కొన్నారు.విద్యార్థులు చిన్నతనం నుంచే నిత్య జీవితంలో సైన్స్‌ను అలవర్చుకోవాలని ఆయన ఆకాంక్షించారు.ఈ పోటీల్లో జిల్లాలోని 19 మండలాల నుండి 57 మంది విద్యార్థులు పాల్గొనగా,ఉర్దూ,మీడియం విద్యార్థుల కోసం జిల్లా స్థాయిలో ప్రత్యేకంగా నిర్వహించిన పరీక్షలో 10 పాఠశాలల నుండి 20 మంది విద్యార్థులు హాజరయ్యారు.ఈ పరీక్షలో అత్యుత్తమ ప్రతిభ కనబరిచిన తానూర్ జెడ్పీఎస్ఎస్ విద్యార్థి ఎస్.కె.అద్నన్,ఖానాపూర్ బాలికల జెడ్పీఎస్ఎస్ విద్యార్థిని ఆర్.నందిని,నర్సాపూర్(జి),జెడ్పీఎస్ఎస్ విద్యార్థిని మహావీష్ రాష్ట్ర స్థాయి పోటీలకు ఎంపికయ్యారు.ఈ కార్యక్రమంలో జిల్లా సైన్స్ అధికారి వినోద్ కుమార్,ఫిజికల్ సైన్స్ ఫోరం జిల్లా అధ్యక్ష కార్యదర్శులు నారాయణ వర్మ,బచ్చు శ్రీనివాస్, గౌరవ అధ్యక్షుడు కూన రమేష్,జన విజ్ఞాన వేదిక జిల్లా ప్రధాన కార్యదర్శి రఫీక్ పాల్గొని విజేతలకు అభినందించారు.వీరితో పాటు సంఘ బాధ్యులు వందన, దేవేందర్, నభి,పైజోద్దీన్,సుధాకర్ తదితరులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

## రోడ్డు భద్రత నియమాలు ప్రతీ ఒక్కరు పాటించాలి

**ప్రజాపక్షం/తానూర్ :** రోడ్డు భద్రత నియమాలు ప్రతి ఒక్కరు పాటించాలని సిఐ రవీందర్ నాయక్,అన్నారు.సోమవారం బేల్తారోడా గ్రామ జాతీయ రహదారి,అంబేద్కర్ చౌరస్త వద్ద రోడ్డు భద్రత నియమాలపై వాహనదారులకు,గ్రామస్తులకు అవగాహన కల్పించారు. వాహనదారులు తప్పకుండా హెల్మెట్ ధరించాలని, హెలిమెంట్ బరువు కాదు, బాధ్యత అని, ప్రమాదాల భారీ నుండి ప్రాణాలు కాపాడుకోవాలని, మైనర్ పిల్లలకు వాహనాలు ఇవ్వకూడదని, తమ వాహనాలకు సంబంధించిన సరైన పత్రాలు తమ వెంట ఉంచుకోవాలని ఆయన అన్నారు.ఎస్ఐ షేక్ జుబేర్,పోలీస్ సిబ్బంది ఉన్నారు.

## బాధిత కుటుంబానికి పరామర్శ

**ప్రజాపక్షం/తానూర్ :** మండల కేంద్రంలో సోమవారం ముధోల్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి,మాజీ ఎమ్మెల్యే నారాయణ రావు పటేల్ మండల కాంగ్రెస్ పార్టీ నాయకులతో కలిసి ఇటీవలే మాజీ సర్పంచ్ తాడేవార్ విట్టల్,తమ్ముడు గత 5 రోజుల క్రితం హార్ట్ ఎటాక్ కారణంగా చనిపోవడంతో ఈ విషయం తెలుసుకున్న మాజీ ఎమ్మెల్యే నారాయణ రావు పటేల్ వారి ఇంటికి వెళ్లి పరామర్శించి ప్రగాఢ సానుభూతి తెలిపారు.వారి వెంట కాంగ్రెస్‌ప పార్టీ మండల అధ్యక్షుడు పుండ్లిక్,గోవింద్ పటేల్,మధు పటేల్,గంగాధర్,నూనెవార్ అశోక్,హెచ్ విట్టల్,సత్తార్,పాషా ఉన్నారు.

# ధర్మపురి సంజయ్ కాంగ్రెస్‌లో కీలక పదవి కేటాయించాలి

## టిపిసిసి చీఫ్‌కు

## మున్నూరుకాపు కులస్తుల వినతి

**ప్రజాపక్షం/నిజామాబాద్ :**కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు, మాజీ నగర తొలి మేయర్, జిల్లా మున్నూరుకాపు అధ్యక్షులు ధర్మపురి సంజయ్‌కు కాంగ్రెస్ పార్టీలో కీలక పదవి కేటాఇంచాలని మున్నూరుకాపు కులానికి చెందిన ప్రతినిధులు గంగాధర్, బెల్దరి గోపి, ప్రసాద్, పుప్పాల రవి, రణధీర్ కోరారు. ఈ మేరకు జిల్లా నుండి పెద్ద ఎత్తున సోమవారం హైదరాబాద్‌లోని గాంధీభవన్‌కు తరలివెళ్లారు. టీపీసీసీ అధ్యక్షులు మహేష్‌కుమార్‌గౌడ్ అందుబాటులో లేకపోవటంతో గాంధీభవన్ ఇన్‌చార్జి టీపీసీసీ ఉపాధ్యక్షులు కుమార్ రావుకు వినతిపత్రం అందజేశారు. మహేష్‌కుమార్‌గౌడ్‌కు తమ ఆవేదనతో కూడిన వినతిపత్రం అందించాలని కోరారు. ఈ సందర్భంగా మున్నూరుకాపు సంఘం ప్రతినిధులు మాట్లాడుతూ జిల్లాలో సుమారు 450000 మంది మున్నూరుకాపు ఓటర్లున్నారని గుర్తుచేశారు. గత 12 సంవత్సరాలుగా జిల్లాలో మాకు సరైన రాజకీయ ప్రాతినిధ్యం లేకుండా పోయిందని పత్రంలో ఆవేదన వ్యక్తం చేశారు. పార్టీలకతీతంగా మున్నూరుకాపు సోదరులందరం సోదరమనులందరూ ఏకమై మేము మీకు విన్నవించుకున్నది ఏమనగా మా జిల్లా అధ్యక్షుడు ధర్మపురి సంజయ్‌కి మీరు ఏదైనా గౌరవప్రదమైన పదవి ఇచ్చి మున్నూరుకాపుల అభ్యున్నతికి నాంది పలకాలన్నారు. మున్నూరుకాపు సోదరులు అందరం కూడా కాంగ్రెస్ పార్టీకి అండగా నిలబడుతామని మా అందరికి నాయకత్వం వహిస్తున్న మాజీ మేయర్ ధర్మపురి సంజయ్‌కి కాంగ్రెస్ పార్టీలో కీలక పదవి అప్పగించి మున్నూరుకాపులకు తగిన ప్రాధాన్యత ఇవ్వాలని కోరారు. జిల్లా నుండి గాంధీభవన్‌కు తరలివెళ్లిన వారిలో మున్నూరుకాపు సంఘం ప్రతినిధులు కార్యకర్తలున్నారు.

**ఆర్టీసీ చైర్మన్ పదవి ఖాయమా ?**

మున్నూరుకాపులకు జిల్లా అధ్యక్షునిగా ఎన్నికైన ధర్మపురి సంజయ్‌కు ఆర్టీసీ చైర్మన్ పదవి ఖాయమైందని జిల్లాలో ఊహగానాలు వినిపించాయి. తర్వాత మరోక కీలక పదవి ఇవ్వనున్నట్లు జిల్లాలో చర్చ కొనసాగింది. ఈ నేపథ్యంలో కాంగ్రెస్ నాయకుడిగా మున్నూరుకాపు రథసారథిగా వ్యవహరిస్తున్న ధర్మపురి సంజయ్‌కు తప్పకుండా కీలక పదవి వస్తుందని వెంటనే పదవి ఇవ్వాలని మున్నూరుకాపు ముఖ్య నేతలు హైదరాబాద్ వెళ్లటం గమనార్హం. త్వరలోనే కాంగ్రెస్ ప్రభుత్వం పదవి ఇవ్వనున్నట్లు సమాచారం.

## ఉపాధి హామీ పనుల సద్వినియోగం

**ప్రజాపక్షం/తానూర్ :** జాబ్ కార్డు ఉన్న ప్రతి ఒక్కరు ఉపాధి హామీ పనులను సద్వినియోగం చేసుకోవాలని ఏపీఓ శివలింగయ్య అన్నారు. మండలంలోని దగం,గ్రామంలో సోమవారం సర్పంచ్ గాడేవార్ సాయి నాథ్,గ్రామస్తులతో కలిసి ఈ పనులకు ప్రత్యేక పూజలు నిర్వహించి అధికారికంగా శ్రీకారం చుట్టారు.గ్రామీణ ప్రాంతాలలో కూలీలకు ఉపాధి కల్పించడం విధిగా ఈ పథకం కొనసాగుతుందని ఆయన పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు సాయినాథ్, పంచాయతీ కార్యదర్శి, టిపి గంగాధర్, పంచాయతీ వార్డు సభ్యులు, ఉపాధి కూలీలు, గ్రామస్తులు,తదితరులు పాల్గొన్నారు.

## నీటి ఎద్దడి తలెత్తకుండా చర్యలు

**ప్రజాపక్షం/కమ్మర్‌పల్లి :** వేసవిలో మంచినీటి ఎద్దడి తలెత్తకుండా చర్యలు తీసుకుంటున్నట్లు సర్పంచ్ నలిమెల రేవంతి గంగారెడ్డి అన్నారు. సోమవారం మండలంలోని హాసకొత్తూర్ గ్రామపంచాయతీ ఆధ్వర్యంలో గ్రామంలో నీటి ఎద్దడి ఎక్కడ ఉంది తదితర విషయాలు సర్వే చేసి రెండు రోజుల్లో గ్రామంలో ఎక్కడ నీటి ఎద్దడి తలెత్తకుండా చర్యలు తీసుకుంటున్నట్లు తెలిపారు.ఎక్కడైనా లీకేజీలుంటే వెంటనే గ్రామపంచాయతీలో తెలియజేయాలన్నారు. ఉపసర్పంచ్ ఏనుగు మనోహర్, పంచాయతీ కార్యదర్శి నవీన్, కనకన ర్సయ్య, పెద్ది సృజన్, దశ రాజేశ్వర్, కుందేటి శ్రీనివాస్, సిబ్బంది భరత్ పాల్గొన్నారు.

## రైతుభరోసా వెంటనే అందజేయాలి

**ప్రజాపక్షం/నిజామాబాద్ :** రైతు భరోసా వెంటనే అందజేయాలని కిసాన్ మోర్చ రాష్ట్ర నాయకులు నూతల శ్రీనివాస్‌రెడ్డి కోరారు. సోమవారం బీజేపీ జిల్లాశాఖ ఆధ్వర్యంలో అదనపు కలెక్టర్ కిరణ్‌కుమార్‌కు వినతపత్రం అందజేశారు. రాష్ట్రంలో రైతాంగానికి పెట్టుబడి సాయం రైతుభరోసా కింద రూ.7500 లు ఇస్తామని చెప్పి ఇప్పటివరకు పెట్టుబడి భరోసా ఇవ్వలేదని రైతు రుణమాఫీ పూర్తిగా చేయలేదన్నారు. రాష్ట్రంలో ఫసల్‌బీమా యోజన ముందస్తుగా వరి కొనుగోలు కేంద్రాన్ని మొక్కజొన్న కొనుగోలు కేంద్రాన్ని యూరియా ప్రతి పిఎస్ఐ సెంటర్‌లో అందుబాటులో ఉండాలని కోరారు. కార్యక్రమంలో కిసాన్ మోర్చ రాష్ట్ర నాయకులు నూతల శ్రీనివాస్ రెడ్డి, జిల్లా అధ్యక్షులు తిరుపతిరెడ్డి, హరీష్ రెడ్డి, భజన రాజు, రవీందర్‌రెడ్డి పాల్గొన్నారు.

# మండల సర్పంచ్‌ల సంఘం ఏర్పాటు



**ప్రజాపక్షం/నేరడిగొండ :** మండల కేంద్రంలోని ఎమ్మెల్యే అనిల్ జాదవ్ నివాసంలో మండల సర్పంచ్ ల సంఘాన్ని ఎన్నుకున్నారు.మండల అధ్యక్షుడిగా ఏలేటి నీలిమ రవీందర్ రెడ్డి నీ ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు.అనంతరం గౌరవ అధ్యక్షుడిగా రాథోడ్ కృష్ణా నాయక్,ఉపాధ్యక్షుడిగా రూపావత్ వెంకట్ రామ్,ఏలేటి మహేందర్ రెడ్డి,ప్రధాన కార్యదర్శిగా ఆడేపు శ్రీకాంత్,కార్యదర్శులుగా జాదవ్ విజయ్,సింగరి వసుంధర నవీన్,కోశాధికారిగా జాదవ్ కళ్యాణి మహేందర్,ప్రధాన సలహాదారులుగా రాథోడ్ సజన్ మాజీ ఎంపిపి, సలహాదారులుగా సెద్మకి సుజాత గంగాధర్, జాదవ్ సోరాజి, ప్రచార కార్యదర్శులుగా రాథోడ్ వినేష్, గోడం నందిని అమృత్,జాదవ్ లలితా రమేష్,బర్దావల్ జీవన్, బానోత్ కవిత రవీందర్,సభ్యులుగా బైరి లింగవ్వ రాజేందర్,పులి ఆడేళ్ల బాయి సుధాకర్,మొర లక్ష్మి ఉషాన్న,అల్లకొండ జ్యోతి భోజన్న,జాదవ్ ఉజ్వల సంపత్,అల్లూరి నీరజ శివారెడ్డి,రాథోడ్ సావిత్రిబాయి వంశీ,అగ్గిమల్ల గోదావరి లస్మన్న లను ఎన్నుకున్నారు.అనంతరం ఎన్నికైన వారు మాట్లాడుతూ అందరం కలిసికట్టుగా పని చేస్తూ గ్రామాలను అభివృద్ధి చేసుకుందామని మాట్లాడారు.

# విద్యార్థులు సమాజ సేవలో మమేకం కావాలి



**ప్రజాపక్షం/మోర్తాడ్ :** నిజామాబాద్ జిల్లా మోర్తాడ్ మండలంలోని ప్రభుత్వ డిగ్రీ కళాశాల ఎన్ఎస్ఎస్ విద్యార్థుల ప్రత్యేక శీతకాల శిబిరం యొక్క ముగింపు సమావేశం సోమవారం మోర్తాడ్ మండలంలోని తిమ్మాపూర్ గ్రామ పంచాయతీ భవనంలో నిర్వహించారు. ఈ సమావేశంలో ఎంపీడీవో తిరుమల పాల్గొని, మాట్లాడారు. విద్యార్థులు విద్యతో పాటు సమాజ సేవలో మమేకం కావాలని ఆకాంక్షించారు. ఏడు రోజుల ఎన్ఎస్ఎస్ క్యాంప్ దిగ్విజయంగా నిర్వహించిన కళాశాల వైస్ ప్రిన్సిపాల్, ప్రోగ్రామ్ అధికారి డాక్టర్ మర్రిపల్లి భూపతిని అభినందించారు. కళాశాల ప్రిన్సిపల్ పెద్దన్న మాట్లాడుతూ.. మోర్తాడ్ కళాశాల కార్పొరేట్ కళాశాలకు ధీటుగా సేవలందిస్తుందని, అందరూ కళాశాలలో జాయిన్ అవ్వాలని కోరారు. తిమ్మాపూర్ సర్పంచ్ పుప్పల నరేష్ మాట్లాడుతూ.. అనంతరం శిబిరంలో పాల్గొన్న వాలంటీర్లకు ముఖ్యఅతిథులు సర్టిఫికెట్స్‌ను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో కళాశాల వైస్ ప్రిన్సిపల్ ప్రోగ్రామ్ అధికారి డాక్టర్ మరిపల్లి భూపతి మాట్లాడుతూ.. విద్యార్థులు తమ నిత్య జీవితంలో సమాజ సేవను ఉన్నత విలువలను పెంపొందించుకోవాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ తుపాకుల సదానంద్ గౌడ్, పంచాయతీ కార్యదర్శి మహిపాల్, హెల్త్ అధికారిణి శ్రీలేఖ, కారోబార్, గ్రామ యువకులు, విద్యార్థులు, అధ్యాపక అధ్యాపకేతర సిబ్బంది పాల్గొన్నారు.

# కుల బహిష్కరణ వేటుపై ప్రజావాణిలో బాధితుని ఫిర్యాదు

## భూ వివాదం నేపథ్యంలో

## కుటుంబంపై కఠిన ఆంక్షలు



**ప్రజాపక్షం/ఎడపల్లి :**న్యాయం చేయాల్సిన కుల పెద్దలే అన్యాయానికి ఒడిగట్టారని భూ వివాదం విషయంలో వారు చెప్పిన మాట వినలేదన్న కోపంతో తమ కుటుంబాన్ని సామాజికంగా బహిష్కరించారని, తనకు న్యాయం చేయాలని కోరుతూ సోమవారం బాధితుడు ప్రజావాణిలో జిల్లా కలెక్టర్‌కు ఫిర్యాదు చేశారు. నిజామాబాద్ జిల్లా ఎడపల్లి మండలం మంగళ్‌పహాడ్‌లో ఈ ఘటన వెలుగుచూసింది. బాధితుడు రఘుపతి అబ్బయ్య సోమవారం కలెక్టర్ కార్యాలయంలో నిర్వహించిన ప్రజావాణిలో తన గోడును వెళ్లబోసుకున్నారు. బాధితుడి వివరాల ప్రకారం.. మంగళ్పాహాడ్ గ్రామానికి చెందిన రఘుపతి అబ్బయ్యకు చెందిన స్థలాన్ని అదే గ్రామానికి చెందిన మరో వ్యక్తి కబ్జా చేయడానికి ప్రయత్నించాడు. ఈ వివాదంపై బాధితుడు క ఉల పెద్దలను ఆశ్రయించగా, వారు నిష్పక్షపాతంగా వ్యవహరించకుండా, సదరు స్థలాన్ని అవతలి వ్యక్తికి వదిలేయాలని, అందుకు బదులుగా కొంత నగదు తీసుకోవాలని తనపై ఒత్తిడి తెచ్చారని, తమ పూర్వీకుల ఆస్తిని వదులుకోవడానికి అబ్బయ్య నిరాకరించడంతో కుల పెద్దలు ఆగ్రహించి ఆ కుటుంబాన్ని కుల బహిష్కరణ చేస్తున్నట్లు ప్రకటించినట్లు బాధితుడు అబ్బయ్య తెలిపారు. అధికారులు స్పందించి తమకు న్యాయం చేయలని బాధితుడు రఘుపతి అబ్బయ్య కోరాడు. జిల్లా కలెక్టర్ స్పందించి, విచారణ జరిపి దోషులపై కఠిన చర్యలు తీసుకోవాలని, తమ కుటుంబానికి సామాజిక భద్రత కల్పించాలని బాధితుడు విజ్ఞప్తి చేశారు.



# మున్సిపల్ కమిషనర్‌కు సన్మానం

**ప్రజాపక్షం/బోధన్ :** బోధన్ సబ్ కలెక్టర్ వికాస్ మహాతో, మున్సిపల్ కమీషనర్ జాదవ్ కృష్ణ లను నిజామాబాద్ జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి ఘనంగా సన్మానించారు. మున్సిపల్ ఎన్నికలు సజావుగా నిర్వహించినందుకు, ఎన్నికలను పారదర్శకంగా, శాంతియుతంగా నిర్వహించడంతో తనవంతు కృషి చేయడంతో కమీషనర్ తో పాటు సబ్ కలెక్టర్‌లను జిల్లా కలెక్టర్ సన్మానించారు. ఎన్నికల ప్రక్రియలో పాల్గొన్న అధికారుల సమన్వయం, క్రమశిక్షణతో కూడిన చర్యలు, ప్రజల సహకారం వల్లే ఎన్నికలు విజయవంతంగా పూర్తి అయ్యాయని కలెక్టర్ తెలిపారు. ఈ సందర్భంగా ఎన్నికల నిర్వహణలో భాగమైన సిబ్బందిని కూడా అభినందిస్తూ, భవిష్యత్తులో కూడా ఇదే విధంగా బాధ్యతయుతంగా విధులు నిర్వహించాలని కలెక్టర్ సూచించారు.

# భీమ్ ఆర్మీ జిల్లా అధ్యక్షుడిగా గడ్డం రవి

**ప్రజాపక్షం/నిజామాబాద్ అర్బన్ :** భీమ్ ఆర్మీ నిజామాబాద్ అధ్యక్షులుగా, జిల్లా కార్యవర్గాన్ని ఎంపిక చేసిన తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు వనం మహేందర్ నమ్మకాన్ని వమ్ము చేయకుండా జిల్లాలో భీమ్ ఆర్మీని శక్తివంతంగా తయారుచేయడంతోపాటు గ్రామీణ స్తాయి నుండి జిల్లా స్తాయి వరకుభీమ్ ఆర్మీని పటిష్ట పరుస్తామని భీమ్ ఆర్మీ జిల్లా అధ్యక్షులు గడ్డం రవి అన్నారు. సోమవారం స్తానిక ప్రెస్‌క్లబ్‌లో విలేకరుల సమావేశం నిర్వహించి మాట్లాడారు. ఈ సందర్భంగా నూతన కార్యవర్గాన్ని పరిచయం చేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ గతంలో జిల్లాలో పనిచేస్తున్న కార్యవర్గం కాలపరిమితి ముగిసినందున నూతన కమిటిని జాతీయ అధ్యక్షులు చంద్రశేఖర్ ఆజాద్, తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు వనం మహేందర్‌ల ఆదేశానుసారం నూతన కమిటిని ఎన్నుకోవడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో నూతన కమిటి సభ్యులను రాష్ట్ర సెక్రెటరీ సంజీవ్ జిల్లా కార్యవర్గ సభ్యులను ప్రకటించారు. వర్కింగ్ ప్రెసిడెంట్ సాయినాథ్, జిల్లా కార్యదర్శి సాగర్, ఆర్గనైజింగ్ సెక్రెటరీ అబ్దుల్ మసాజ్, సభ్యులుగా రజని, రవనీకాంత్, స్వాతి, రజిత, దయానంద్, సుమన్ తదితరులు పాల్గొన్నారు.



# జాన్కంపేట్‌లో నిరుపయోగంగా ఉన్న బోరుకు మరమ్మతులు

**ప్రజాపక్షం/ఎడపల్లి :** ఎడపల్లి మండలంలోని జాన్కంపేట్ గ్రామ 9వ వార్డు ప్రజల చిరకాల కోరిక నెరవేరింది. గత కొన్నేళ్లుగా నిరుపయోగంగా పడిఉన్న బోరు బావిని గ్రామ పంచాయతీ ప్రత్యేక చొరవతో పునరుద్ధరించింది. ఈ బోరుకు మరమ్మతులు పూర్తి చేసి, కొత్త మోటర్ పంపును బిగించి శనివారం వాడుకలోకి తీసుకవచ్చారు. గ్రామ సర్పంచ్ సుంచనకోట అనురాధ కిషన్ గౌడ్, ఉప సర్పంచ్ నీలం కృష్ణ కలిసి ఈ పనులను పర్యవేక్షించి ప్రారంభించారు. వార్డులో నీటి ఎద్దడి కలగకుండా ఉండేందుకు వృథాగా ఉన్న వనరులను వినియోగంలోకి తేవాలని ఉద్దేశ్యంతో ఈ నిర్ణయం తీసుకున్నట్లు సర్పంచ్ తెలిపారు. తమ సమస్యను పరిష్కారానికి కృషి చేసిన ప్రజాప్రతినిధులకు ప్రజలు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి సందీప్, వార్డు సభ్యులు తాహేర్, మురళి, నాయకులు కిషన్ గౌడ్, గ్రామస్తులు, పంచాయతీ సిబ్బంది పాల్గొన్నారు.

# విలువలతోనే ఉత్తమ సమాజ నిర్మాణం



## ఏరియా ఎస్ఓటు జిఎం జివిఎల్ ప్రసాద్

**ప్రజాపక్షం/మందమర్రి :** చిన్నతనం నుంచే విద్యార్థుల్లో సేవాభావం, క్రమశిక్షణ, దేశభక్తి వంటి విలువలను పెంపొందించడం ద్వారానే ఉత్తమ సమాజ నిర్మాణం సాధ్యమవుతుందని మందమర్రి ఏరియా ఎస్ఓ టు జీఎం జీఎల్ ప్రసాద్ పేర్కొన్నారు. సోమవారం మందమర్రి సింగరేణి ఉన్నత పాఠశాలలో స్కౌట్స్ అండ్ గైడ్స్ వ్యవస్థాపకుడు రాబర్ట్ బేడెన్ పౌవెల్ జయంతిని పురస్కరించుకుని ప్రపంచ ఆలోచనా దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన బేడెన్ పౌవెల్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించి, జెండాను ఆవిష్కరించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ.. సాహసమే ఊపిరిగా, సేవే పరమావధిగా విద్యార్థులు తమ జీవితాలను మలచుకోవాలని సూచించారు. స్కౌటింగ్ శిక్షణ ద్వారా నాయకత్వ లక్షణాలు, సమయపాలన అలవడతాయని, ఇవి విద్యార్థులను బాధ్యతాయుత పౌరులుగా తీర్చిదిద్దుతాయని తెలిపారు. ప్రతి ఏటా ఫిబ్రవరి 22న ప్రపంచవ్యాప్తంగా నిర్వహించే ఈ వేడుకలు విద్యార్థుల్లో స్ఫూర్తిని నింపుతాయని పేర్కొన్నారు. సర్వమత ప్రార్థనలు, విద్యార్థుల దేశభక్తి నినాదాలతో పాఠశాల ప్రాంగణం మార్మోగింది. ఈ కార్యక్రమంలో డివైపీఎం మహమ్మద్ ఆసిఫ్, ప్రధానోపాధ్యాయులు జె. పురుషోత్తం, స్కౌట్ మాస్టర్ శక్తికుమార్, గైడ్ మాస్టర్ కల్పలత, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

# ధాన్యం కొనుగోలు కేంద్రం ఏర్పాటు చేయాలి



**ప్రజాపక్షం/మందమర్రి :** మందమర్రి మండల కేంద్రంలో సోమవారం నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో శంకర్‌పల్లి గ్రామంలో ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని తక్షణమే ఏర్పాటు చేయాలని వార్డు సభ్యులు అధికారులను కోరారు. రైతులు పంటను దూర ప్రాంతాలకు తరలించే ఇబ్బందులు తప్పించాలని, స్థానికంగా కేంద్రం ఉంటే రవాణా భారం తగ్గుతుందని వివరించారు. అలాగే గ్రామ పాఠశాల ప్రహరీ గోడ నిర్మాణాన్ని త్వరగా పూర్తి చేయాలని విజ్ఞప్తి చేశారు. అంతకు ముందు అధికారులు వెంకటాపుర, మామిడిగట్టు, పొన్నారం గ్రామాల్లో పర్యటించారు. ఉపాధి హామీ పనులు, ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణాల పురోగతిని సమీక్షించారు. పనులు నాణ్యతతో పూర్తి చేయాలని, గ్రామాల్లో పారిశుధ్యం, నర్సరీల అభివృద్ధిపై దృష్టి పెట్టాలని అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో మండల అధికారులు, పంచాయతీ కార్యదర్శులు పాల్గొన్నారు.



# అకాల వర్షంతో పత్తి రైతులకు తీవ్ర నష్టం

## ప్రభుత్వం ఆదుకోవాలని రైతుల డిమాండ్

**ప్రజాపక్షం/రెబ్బన :** రెబ్బన మండలంలో సోమవారం మధ్యాహ్నం కురిసిన అకాల వర్షానికి పత్తి రైతులు తీవ్రంగా నష్టపోయారు. ఒకవైపు కూలీలు దొరక్క చేలోనే ఉన్న పత్తి, మరోవైపు అకస్మాత్తుగా కురిసిన వర్షానికి తడిసి ముద్దవ్వడంతో రైతులు దిక్కుతోచని స్థితిలో పడిపోయారు. ఆరుగాలం కష్టపడి పండించిన పంట చేతికొచ్చే సమయంలో వర్షార్పణం కావడంతో రైతన్నలు తీవ్ర ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. తడిసిన పత్తిని ప్రభుత్వం ఎలాంటి ఆంక్షలు లేకుండా కొనుగోలు చేసి తమను ఆదుకోవాలని రైతులు డిమాండ్ చేస్తున్నారు. సిసిఐ కొనుగోలు గడువు ఫిబ్రవరి 27తో ముగుస్తుందని, అకాల వర్షాల నేపథ్యంలో ఈ గడువును మరో 20 రోజుల పాటు పొడిగించాలని కోరుతున్నారు. పత్తి రంగు మారి నాణ్యత దెబ్బతినే ప్రమాదం ఉన్నందున అధికారులు స్పందించి రాయితీలు కల్పించాలని విజ్ఞప్తి చేస్తున్నారు.



# ఆశాల ముందస్తు అరెస్టులు అప్రజాస్వామికం

## రాష్ట ఉపాధ్యక్షురాలు రాజమణి

**ప్రజాపక్షం/ఎడపలి :** రాష్ట్ర ప్రభుత్వం ఆశ వర్కర్లకు ఇచ్చిన మాటను నిలబెట్టుకోవడం లేదని నిరసిస్తూ, దీర్ఘాకలికంగా ఉన్న సమస్యల పరిష్కారానికై చలో హైదరాబాద్‌కు పిలుపునిచ్చిన నేపథ్యంలో హైదరాబాద్‌కు వెళ్లే మండల ఆశ వర్కర్లను ముందస్తుగా ఎడపల్లి పోలీసులు సోమవారం ఉదయం అరెస్టు చేశారు. ఈ మేరకు ఆశ వర్కర్ల రాష్ట్ర ఉపాధ్యక్షురాలు రాజమణి మాట్లాడారు. ఆశ వర్కర్ల సమస్లను పరిష్కరించాలని కోరుతూ కమీషనర్ వద్ద ధర్నాలో పాల్గొనేందుకు వెళ్తున్న వారిని ముందస్తుగా అరెస్టు చేయడం అప్రజాస్వామికం అన్నారు. వెంటనే ఆశ వర్కర్ల పలు సమస్యలను ప్రభుత్వం పరిష్కరించాలని కోరారు.

# ఐటి పార్క్ భూసేకరణలో మాకు అన్యాయం చేయొద్దు

## బాధిత రైతు మాడుగుల నర్సయ్య




**ప్రజాపక్షం/హాజీపూర్/నస్పూర్ :** మంచిర్యాల జిల్లా హాజీపూర్ మండలం వేంపల్లి గ్రామంలో ఐటి పార్క్ కోసం చేపట్టిన భూసేకరణలో తమకు తీవ్ర అన్యాయం జరుగుతోందని బాధిత రైతు మాడుగుల నర్సయ్య ఆవేదన వ్యక్తం చేశారు. మోకా ప్రకారం ఉన్న భూమికి పరిహారం ఇవ్వకుండా అధికారులు చేతులు దులుపుకుంటున్నారని ఆరోపిస్తూ సోమవారం జిల్లా కలెక్టరుకు వినతిపత్రం సమర్పించారు. బాధిత రైతు మాడుగుల నర్సయ్య మాట్లాడుతూ వేంపల్లి శివారులోని సర్వే నంబర్ 159/37లో తమకు వంశపారంపర్యంగా 5 ఎకరాలకు పైగా భూమి సాగులో ఉందని పేర్కొన్నారు. అయితే పట్టాదారు పాస్ బుక్కులో కేవలం ఒక ఎకరం ఒక గుంట మాత్రమే నమోదై ఉందని, అధికారులు ఆ విస్తీర్ణానికే నష్టపరిహారం చెల్లించి మిగిలిన భూమిని వదిలేశారని వాపోయారు. భూసేకరణ నోటిఫికేషన్ తమకు వ్యక్తిగతంగా ఇవ్వకపోవడం వల్ల అభ్యంతరాలు తెలిపే అవకాశం కూడా దక్కలేదని ఆరోపించారు. పట్టా ఉన్న భూమికే పరిహారం వస్తుందంటూ అధికారులు బెదిరింపులకు దిగుతున్నారని, ఇతరుల విషయంలో మోకా భూమికి పరిహారం ఇచ్చి తమపై వివక్ష చూపుతున్నారని తెలిపారు. జిల్లా యంత్రాంగం స్వతంత్ర విచారణ జరిపి సాగులో ఉన్న పూర్తి భూమికి పరిహారం చెల్లించాలని, లేనిపక్షంలో న్యాయపోరాటం చేస్తామని స్పష్టం చేశారు.



# పసిపాప మృతికి కారణమైన వారిని కఠినంగా శిక్షించాలి

## రజక సంఘం పట్టణ అధ్యక్షులు పరిపెల్లి శ్రీనివాస్


**ప్రజాపక్షం/నస్పూర్ :** నాగర్ కర్నూల్ జిల్లా కుమ్మేరలో రజక కుటుంబంపై దాడికి పాల్పడి, పసిపాప మృతికి కారణమైన దోషులను వెంటనే శిక్షించాలని పట్టణ రజక సంఘం అధ్యక్షులు పరిపెల్లి శ్రీనివాస్ డిమాండ్ చేశారు. సోమవారం మంచిర్యాల ఐబి చౌరస్తాలో రాస్తారోకో నిర్వహించి, అనంతరం కలెక్టర్ కుమార్ దీపక్‌కు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జాతరలో దర్శనానికి వెళ్లిన చంద్రకళ కుటుంబంపై అగ్రవర్ణ పెత్తందార్లు దాడి చేసి, చంటి బిడ్డను కింద పడేయడం వల్ల పాప మృతి చెందడం దారుణమన్నారు. బాధ్యులపై చట్టపరమైన చర్యలు తీసుకుని బాధిత కుటుంబానికి న్యాయం చేయాలని కోరారు. లేని పక్షంలో జిల్లావ్యాప్తంగా వృత్తి బంద్ నిర్వహిస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో కొత్తకొండ పోశం, నస్పూరి పోశం, నేరెళ్ల రమేష్, నరెడ్ల శ్రీనివాస్, గజెల్లి వెంకటయ్య, రవీందర్, రాజాం, సతీష్ పాల్గొన్నారు.

# విద్యార్థులకు క్రీడా కిట్లు పంపిణీ



**ప్రజాపక్షం/జన్నారం :** మండలంలోని ధర్మారం ఉన్నత ప్రాథమిక పాఠశాల విద్యార్థులకు గల్ఫ్ స్వచ్ఛంద సేవా ఫౌండేషన్ ఆధ్వర్యంలో సోమవారం క్రీడా కిట్లను అందజేశారు. ఈ సందర్భంగా పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఎంబడి సత్తన్న మాట్లాడుతూ విద్యార్థులు చదువుతో పాటు క్రీడల్లోనూ రాణించాలనే ఉద్దేశంతో ఫౌండేషన్ వారు అందించడం అభినందనీయమన్నారు. అనంతరం పాఠశాలలో 48 ఏళ్లుగా పిటిడబ్ల్యూగా సేవలందిస్తున్న గొల్లపల్లి నారాయణ, విద్యార్థులకు పౌష్టికాహారం అందిస్తున్న వంట మనుషులు మగ్గిడి లచ్చక్క, చిట్యాల విజయను ఘనంగా సన్మానించారు. గల్ఫ్ అసోసియేషన్ వ్యవస్థాపకులు మగ్గిడి తిరుపతి మాట్లాడుతూ తాము చదువుకున్న పాఠశాలకు తమ వంతు సాయం అందించడం సంతోషంగా ఉందన్నారు. విద్యార్థులు అన్ని రంగాల్లో ముందుండాలని ఆకాంక్షించారు.

ఈ సందర్భంగా పాఠశాల సిబ్బంది ఫౌండేషన్ సభ్యులను శాలువాలతో సత్కరించారు. ఈ కార్యక్రమంలో గల్ఫ్ అసోసియేషన్ సభ్యులు రాచకొండ రాజేష్, నమిలకొండ కాంతారావు, చిట్యాల రాజు, తడకపెల్లి వరుణ్, గ్రామస్తులు పాల్గొన్నారు.




# ఇంటర్ పరీక్షలకు సర్వం సిద్ధం

**ప్రజాపక్షం/జన్నారం :** మండలంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ఇంటర్మీడియట్ పరీక్షలకు పకడ్బందీ ఏర్పాట్లు చేసినట్లు కళాశాల ప్రిన్సిపాల్ శ్రీనివాస్, చీఫ్ సూపరింటెండెంట్ బాపు రావు తెలిపారు. ఈ పరీక్షా కేంద్రంలో మొత్తం 245 మంది విద్యార్థులు పరీక్షలు రాయనున్నారని వారు పేర్కొన్నారు. వీరిలో ప్రథమ సంవత్సరం విద్యార్థులు 125 మంది, ద్వితీయ సంవత్సరం విద్యార్థులు 120 మంది హాజరవుతారని వివరించారు. పరీక్షల పర్యవేక్షణ కోసం 9 మంది ఇన్విజిలేటర్లను నియమించినట్లు వెల్లడించారు. విద్యార్థులు పరీక్షా నిబంధనలను ఖచ్చితంగా పాటించాలని ఈ సందర్భంగా వారు సూచించారు.

# రాష్ట్ర స్థాయి కరాటే పోటీల్లో అస్మాకు మూడో స్థానం

## కళాశాల ప్రిన్సిపాల్ పి. శ్రీనివాస్



**ప్రజాపక్షం/జన్నారం :** జన్నారం ప్రభుత్వ జూనియర్ కళాశాల విద్యార్థిని ఎండి. అస్మా రాష్ట్ర స్థాయి కరాటే పోటీల్లో ప్రతిభ చాటి మూడో స్థానం సాధించింది. 16 సంవత్సరాల వయస్సు, 47 కేజీల విభాగంలో పాల్గొన్న ఆమె జిల్లా స్థాయిలో విజయం సాధించి రాష్ట్ర స్థాయికి ఎంపికైంది. అక్కడ అద్భుత ప్రదర్శన కనబరిచి తృతీయ స్థానంలో నిలవడమే కాకుండా 5,000 రూపాయల నగదు బహుమతి, మెడల్ అందుకుంది. ఈ సందర్భంగా కళాశాల ప్రిన్సిపాల్ పి.శ్రీనివాస్, క్రీడా ఉపాధ్యాయుడు మైస కుమారస్వామి అస్మాను ప్రత్యేకంగా అభినందించారు. భవిష్యత్తులో ఆమె మరిన్ని ఉన్నత శిఖరాలను అధిరోహించాలని వారు ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో అధ్యాపక బృందం సభ్యులు బాపురావు, సాయి కుమార్, రవీందర్, నాగేశ్వర్ రావు, మోహన్, దేవేందర్, శశికళ, స్వరూప, కరుణాకర్, కుమారస్వామి, శివరాం పాల్గొన్నారు.

# అనుమతులు లేని పాఠశాలపై చర్యలు తీసుకోవాలి

## టివియువి రాష్ట్ర కార్యదర్శి చిప్పకుర్తి శ్రీనివాస్

**ప్రజాపక్షం/మంచిర్యాల :** ప్రభుత్వ నిబంధనలకు విరుద్ధంగా, ఎలాంటి అనుమతులు లేకుండా నిర్వహిస్తున్న లిటిల్ సంస్కారి పాఠశాలపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని టీవీయూవీ రాష్ట్ర కార్యదర్శి చిప్పకుర్తి శ్రీనివాస్ డిమాండ్ చేశారు. ఈ మేరకు సోమవారం మంచిర్యాల మండల విద్యాశాఖ అధికారికి వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జిల్లా కేంద్రంలోని కాలేజ్ రోడ్డులో గల ప్రతిభ జూనియర్ కళాశాల భవనంలో నిబంధనలకు విరుద్ధంగా పాఠశాలను ఏర్పాటు చేస్తున్నారని పేర్కొన్నారు. గుర్తింపు, ఎన్ఓసి, ఫైర్ సేఫ్టీ వంటి కనీస అనుమతులు లేకున్నా అడ్మిషన్లు చేపడుతున్నారని ఆరోపించారు. నిబంధనలు అతిక్రమించిన సదరు పాఠశాల నిర్వాహకులపై విచారణ జరిపి తక్షణమే చర్యలు తీసుకోవాలని కోరారు. ఇదే అంశంపై జిల్లా కలెక్టర్, జిల్లా విద్యాశాఖ అధికారికి కూడా ఫిర్యాదు చేశారు. ఈ కార్యక్రమంలో విద్యార్థి జన సమితి జిల్లా అధ్యక్షులు బచ్చలి ప్రవీణ్ కుమార్ పాల్గొన్నారు.

## నూతన బస్సులు ప్రారంభించిన డిఎం



**ప్రజాపక్షం / హుస్నాబాద్:** హుస్నాబాద్ డిపో నుండి మూడు నూతన బస్సులను డిపో మేనేజర్, మున్సిపల్ చైర్‌పర్సన్ దండి లక్ష్మి కొంరయ్య, వైస్ చైర్‌పర్సన్ చిత్తారి పద్మరవిందర్ జండా ఊపి ప్రారభించారు. సోమవారం హుస్నాబాద్ డిపో నుండి ఆదిలాబాద్, బాసర. భద్రాచలం, వెళ్లేందుకు ఎక్స్‌ప్రెస్ బస్సులకు మంత్రి పొన్నం ప్రభాకర్‌గౌడ్ సహకారంతో నూతన బస్సు సర్వీసులను ప్రారంభించినట్లు డిఎం వెంకటేశ్వర్లు తెలిపారు. ఈ బస్సులు ఉదయం, మధ్యాహ్నం, సాయంత్రం వెళల్లో నడుస్తాయని ప్రయాణికులు ఈ సౌకర్యంను ఉపయోగించుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ నూతన పాలక వర్గం పాల్గొన్నారు.

## మద్యం తాగి వాహనం నడిపిన వ్యక్తికి జైలుశిక్ష



**ప్రజాపక్షం/సిద్దిపేట అర్బన్ :** మద్యం సేవించి వాహనం నడిపిన వ్యక్తికి కోర్టు 5రోజుల జైలు శిక్ష విధించినట్లు సిద్దిపేట త్రీటౌన్ ఇన్స్‌పెక్టర్ లక్ష్మి బాబు తెలిపారు. సిద్దిపేట అర్బన్ మండలం పొన్నాల గ్రామానికి చెందిన పిల్లిట్ల కమలాకర్(30) తండ్రి ధనుంజయ మద్యం సేవించి వాహనం నడుపుతూ పట్టుబడినాడు. పోలీసులు కేసు నమోదు చేసి సోమవారం న్యాయస్థానంలో హాజరుపరచారు. కోర్టు అతనికి 5 రోజుల సాధారణ జైలు శిక్ష విధించగా సిద్దిపేట జైలుకు తరలించినట్లు ఆయన తెలిపారు. ఈ సందర్భంగా సిఐ లక్ష్మి బాబు మాట్లాడుతూ మద్యం సేవించి వాహనం నడపడం వలన ప్రాణపాయం సంభవించే అవకాశాలు ఎక్కువగా ఉంటాయని, ప్రజలు ట్రాఫిక్ నియమాలను పాటించాలని సూచించారు. మద్యం సేవించి వాహనం నడిపిన వారిపై కఠిన చర్యలు కొనసాగుతాయని హెచ్చరించారు.

## విద్యుత్ తీగలు తొలగించండి సారూ..



**ప్రజాపక్షం/రేగోడు :** మండల కేంద్రంలోని ప్రభుత్వ ఆసుపత్రి ముందు ఈసుపురం సంగారెడ్డి గత సంవత్సరం ఇంటినిర్మాణం చేస్తున్న సమయంలో విద్యుత్ తీ గలు తన ఇంటిపై ఉండడం వలన ఇల్లు నిర్మించడం మధ్యలో ఆగిపోయిందని ఆవేదన వ్యక్తం చేశారు విద్యుత్ వైర్లవల్ల ప్రమాదాలు జరిగే అవకాశాలు ఉన్నాయని అన్నారు. ఉన్నతాధికారులు స్పందించి విద్యుత్ తీగలను తొలగించాలని ఆయన కోరారు

## బీడీ కార్మికుల సమస్యలు పరిష్కరించాలని వినతి

**ప్రజాపక్షం/నిజాంపేట్ :** ఠాకూర్ చౌదేకర్ బీడీ కంపెనీ కార్మికులు ఎదుర్కొంటున్న సమస్యల పరిష్కారం కోసం సిద్దిపేట ఎసిఎల్‌కు తెలంగాణ రాష్ట్ర బీడీ వర్కర్స్ యూనియన్ ఆధ్వర్యంలో సోమవారం వినతిపత్రం అందజేశారు. గత పది నెలల నుండి ఠాగూర్ చౌదేకర్ బీడీ కంపెనీ సిద్దిపేట, మెదక్, కరీంనగర్, కామారెడ్డి, నిజామాబాద్, జగిత్యాల, రాజన్న సిరిసిల్లలోగల సెంటర్ 20వేల మందికి కూలీల డబ్బులు ఇవ్వకుండా కాలయాపన చేస్తూ రేపు, మాపు అని కార్మికులను మభ్య పెడుతున్నారు. బీడీ కార్మికులకు రావాల్సిన కూలీ డ బ్బులు వెంటనే చెల్లించాలని యజమానాన్ని తెలంగాణ రాష్ట్ర బీడీ వర్కర్స్ యూనియన్ డిమాండ్ చేసింది. లేనిచో అన్ని జిల్లాల్లోని బీడీ సెంటర్ల ముందు లేబర్ కమిషనర్ కార్యాలయం ముందు ధర్నాలు ఆందోళన కార్యక్రమాలు చేపడతామని, ఇట్టి విషయం పరిష్కారం కోసం తెలంగాణ రాష్ట్ర లేబర్ కమిషనర్ కార్యాలయం మా యొక్క సంఘం తరపున వినతిపత్రం సమ




ర్పించడం జరిగిందని తెలిపారు. ఈ సమస్య పరిష్కారం కాకపోతే తెలంగాణ రాష్ట్ర కార్మిక శాఖ మంత్రివర్యులు గౌరవ శ్రీ గండ్ర వినోద్ కుమార్ దృష్టికి తీసుకువెళ్లడం జరుగుతుంది. ఈ కార్యక్రమంలో తెలంగాణ రాష్ట్ర కార్యదర్శి అయ్యవారి లక్ష్మణ్, మెదక్ జిల్లా అధ్యక్షులు కిష్టాపురం లక్ష్మణ్, సీనియర్ నాయకులు అనుముల గంగాధర్, ఎఐటియుసి మెదక్ జిల్లా అధ్యక్షులు దొంతి కేశవులు, సంపత్, అందే అశోక్,ఆది రంగారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## కోతులు, కుక్కల బెడదపై ప్రజల్లో ఆందోళన

### నూతన పాలకవర్గం కోతులు, కుక్కల బెడద నివారించేనా?

### నివారణ చర్యలు తీసుకోవాలని డిమాండ్





**ప్రజాపక్షం మెదక్ :** మెదక్ జిల్లాలో ఉన్న నాలుగు మున్సిపల్ పట్టణాల్లో కోతులు, వీధి కుక్కల బెడద రోజురోజుకు పెరగడంతో ప్రజలు బెంబేలెత్తుతున్నారు. కోతులు గుంపులు గంపులుగా చేరి ప్రజలను భయభ్రాంతులకు గురి చేస్తూ దాడి చేసి గాయపరుస్తున్నాయి. మరో వైపు వీధి కుక్కలు గుంపులుగా తిరుగుతూ పాదచారలపై మొరగడం, కొన్నిసార్లు కరిచే ఘటనలు జరగడంతో ప్రజల్లో భయం నెలకొంది. దింతో తాజాగా మున్సిపాలిటీల్లో ఏర్పడిన నూతన పాలకవర్గాలపై ప్రజల్లో ఆశలు చిగురించాయి. నూతనంగా బాధ్యతలు స్వీకరించిన చైర్మన్లు, కౌన్సిలర్లు కోతులు, కుక్కల బెడద నివారణకు శాశ్వత పరిష్కారం చూపాలని ప్రజలు కోరుతున్నారు. జిల్లాలోని మెదక్,రామయంపేట్, నర్సాపూర్, తూప్రాన్ మున్సిపాలిటీల్లో కోతులు, కుక్కలు, పందుల బెడద తీవ్రంగా ఉంది. ముఖ్యంగా నివాస ప్రాంతాలు, పాఠశాలల పరిసరాల్లో కోతుల దాడులు, రాత్రివేళల్లో కుక్కల గుంపుల సంచారం ప్రజలను భయాందోళనకు గురిచేస్తున్నాయి. చెత్తను ఎక్కడ పడితే అక్కడ వేయడం వల్ల కోతులు, కుక్కలు ఎక్కువగా ఆకర్షితులవుతున్నాయని పలువురు అంటున్నారు. ముఖ్యంగా పాఠశాలలు, ఆసుపత్రులు, మార్కెట్ ప్రాంతాల వద్ద ఈ సమస్య తీవ్రంగా ఉంది. ఇళ్ల పైకప్పుల పైకి ఎక్కి ఆహారం తీసుకెళ్లడం, చిన్నారుల పై,వృద్దులపై దాడులు చేయడం వంటి ఘటనలు తరచూ జరుగుతున్నాయి. మెదక్ పట్టణంలోని 26 వ వార్డు శాంతి నాగర్‌లో మహిళ కు కుక్క కరవడం తో తీవ్ర గాయలపాలైంది. మరో వైపు వీధి కుక్కలు రాత్రివేళల్లో గుంపులుగా తిరుగుతూ వాహనదారులకు, పాదచారులకు ఇబ్బందులు కలిగిస్తున్నాయి. జిల్లాలో ప్రతి రోజు ఏదో ఒక చోట కుక్కల, కోతుల బారిన పడి అనేక మంది గాయపడి ఆసుపత్రులపాలవుతున్నారు. ఈ సమస్యలపై మున్సిపల్ అధికారులను పలుమార్లు అప్రమత్తం చేసినప్పటికీ శాశ్వత పరిష్కారం కనిపించలేదని ప్రజలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. అయితే కొత్తగా బాధ్యతలు స్వీకరించిన పాలకవర్గం ప్రత్యేక చర్యలు తీసుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉంది. కోతుల నియంత్రణ కోసం అటవీ శాఖతో సమన్వయం, వీధి కుక్కలకు స్టెరిలైజేషన్ కార్యక్రమాలు చేపట్టి మూగ జీవాలను కట్టడి చేయాల్సిన బాధ్యత నాయకులది, ప్రభుత్వానిదే. ప్రజలు మాత్రం తాత్కాలిక చర్యలు కాకుండా దీర్ఘాలిక ప్రణాళికతో ముందుకు రావాలని కోరుతున్నారు. కొత్త పాలకవర్గం ఈ సమస్యను ప్రాధాన్యంగా తీసుకుని సమగ్ర కార్యాచరణ అమలు చేస్తుందా లేదా అన్నది వేచి చూడాల్సిందే.

## వరిలో తీసుకోవాల్సిన జాగ్రత్తలపై రైతులకు అవగాహన

**ప్రజాపక్షం/కౌల్చారం :** సోమవారం రంగంపేట రైతు వేదికలో వ్యవసాయ శాఖ ఆధ్వర్యంలో ఆత్మ (వ్యవసాయ సాంకేతిక యాజమాన్య) సౌజన్యంతో రైతులకు ప్రకృతి వ్యవసాయం ప్రస్తుతం వరి పంటలో తీసుకోవాల్సిన జాగ్రత్తల గురించి అవగాహన కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా ఏరువాక కేంద్రం శాస్త్రవేత్త రాహుల్ విశ్వకర్మ గారు మాట్లాడుతూ పంటలలో పాటించాల్సిన యాజమాన్య పద్ధతులను రైతులకు వివరించారు. నేలలో సేంద్రియ కర్బనం ప్రాముఖ్యత గురించి దానిని ఎలా పెంచుకోవాలో వివరించారు. రైతులకు వ్యవసాయంలో వస్తున్నటువంటి నూతన సాంకేతిక అంశాలు, యూరియా వాడకం తగ్గించడం, మోతాదుకు మించి రసాయన ఎరువుల వాడకం వల్ల కలిగే నష్టాల గూర్చి, భూగర్భ జలాల పరిరక్షణ కోసం సాగు నీటి వినియోగం పై అవగాహన,



పంటల మార్పిడి వంటి అంశాల గూర్చి విస్తృతంగా రైతులకు అవగాహన కల్పించారు. మండల వ్యవసాధికారి మాట్లాడుతూ, సబ్సిడీలో వ్యవసాయ యంత్ర పరికరాలు అందుబాటులో ఉన్నాయని కావలసినవారు వ్యవసాయ కార్యాలయంలో సంప్రదించగలరని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో కౌడిపల్లి డివిజన్ అసిస్టెంట్ డైరెక్టర్ అఫ్ అగ్రికల్చర్ పుణ్యవతి, మండల వ్యవసాయ అధికారి శ్వేత, ఎఇఒలు రోజా, అంబికా, రైతులు పాల్గొన్నారు.

## లయన్స్ క్లబ్ రామాయంపేటకు అవార్డుల పంట

**ప్రజాపక్షం/రామాయంపేట :** ప్రజలకు సేవలందించడంలో చేసిన కృషికి రామాయంపేట లయన్స్ క్లబ్‌కు అవార్డులు పంటలు పండాయి. సేవయే పరమవాదిగా రామాయంపేటలో స్థాపించబడి గత 36 సంవత్సరాలుగా అర్హులైన వారికి తమదైన శైలిలో సేవలు అందిస్తువస్తుంది. శనివారం సికింద్రాబాద్‌లోని లయన్స్ భవన్‌లో జరిగిన ఎంపవర్ అవార్డుల ప్రదానోత్సవ కార్యక్రమంలో ఎక్సలెంట్ రక్తదాన శిబిరాల నిర్వహణ, పర్యావరణ పరిరక్షణకు చెట్లను నాటడం, ఆరోగ్య శిబిరం నిర్వహణ ఉచిత మధుమేహ వ్యాధి నిర్మూలనకు కృషి, ఉత్తమ పత్రికా సంబంధాలకు ఐదు ఉత్తమ అవార్డులను 2024–2025 సంవత్సరానికి లయన్స్ జిల్లా 320డి చేతుల మీదుగా క్లబ్ కార్యదర్శి లక్ష్మ ణ్‌యాదవ్, జిల్లా కార్యదర్శి రాజశేఖర్‌రెడ్డికి ప్రదానం చేశారు. ఈకార్యక్రమంలో అమర్‌నాథ్‌రావు, విజయ లక్ష్మీ, నరసింహారాజు, ప్రకాష్‌రావు, శ్యాంకుమార్, సూర్యరాజ్, ఓబుల్‌రెడ్డి పాల్గొన్నారు.

## కాంగ్రెస్ నేతకు మైనంపల్లి హన్మంతరావు పరామర్శ



**ప్రజాపక్షం/రామాయంపేట:** మెదక్ జిల్లా ముదిరాజ్ సంఘం అద్యక్షులు కాంగ్రెస్ పార్టీ నాయకులు పుట్టి రాజు, పుట్టి అక్షయ్‌ల తల్లి సావిత్రమ్మ గారి దశదినకర్మ సందర్భంగా మైనంపల్లి హన్మంతరావు సోమవారం పరమార్శించి వారి కుటుంబానికి దైర్యం చెప్పారు. పుట్టి సావిత్రమ్మ ఇటీవల గుండెపోటుతో మృతిచెందిన విషయం తెలిసిందే. ఆయన వెంట మహిపాల్‌రెడ్డి, కౌన్సిలర్ గజవాడ నాగరాజు, దేవుని రంజిత్, నాయకులు పోచమ్మల గణేష్, దేమె యాదగిరి, జాన్సిలింగాపూర్ సర్పంచు మానెగల్ల రామకిష్టయ్యతో పాటు తదితరులు పాల్గొన్నారు.

## వెల్దుర్తి అంగన్వాడి కేంద్రాల్లో బేబీ జన్మదినోత్సవ వేడుకలు



**ప్రజాపక్షం/వెల్దుర్తి :** దేశ ప్రధానమంత్రి మోదీ ప్రతిష్టాత్మకంగా ప్రవేశపెట్టిన బేటీ బచావో బేటి పడావో అనే నినాదం లో భాగంగా ఐసిడిఎస్ రామయంపేట్ ప్రాజెక్టు ఆధ్వర్యంలో ఐసిడిఎస్ సూపర్వైజర్ మాధవి అధ్యక్షతన మండల కేంద్రంలోని అంగన్వాడి కేంద్రాల్లో సోమవారం బేబీ జన్మదినోత్సవ వేడుకలను అంగన్వాడి టీచర్లు నిర్వహించారు ఈ సందర్భంగా సూపర్వైజర్ మాధవి మాట్లాడుతూ, గర్భంలోనే ఆడపిల్ల అని తెలిసిన వెంటనే భ్రూణ హత్యలు చేవద్దని ప్రధానమంత్రి మోదీ సంకల్పంతో పుట్టిన పిల్లలకు ఆడంబరంగా జన్మదిన వేడుకలను ఘనంగా నిర్వహించడం జరిగిందన్నారు. ఆడపిల్ల పుట్టిందని తల్లిదండ్రులకు బెంగ పడకుండా అంగన్వాడి కేంద్రాల్లో ఇలాంటి సంబరాలు జరుపుతుంటే మరికొంతమంది సంతోషంతో ఆడపిల్లలకు జన్మనివ్వడానికి సంతోషిస్తారని అన్నారు. ఇకమీదట ప్రతి అంగన్వాడి కేంద్రాల్లో ప్రతి ఆడబిడ్డకు జన్మదిన మహోత్సవాలను నిర్వహించాలన్నారు. ఈ కార్యక్రమంలో అంగన్వాడి టీచర్లు దేవలత సావిత్రి గౌసియా లక్ష్మి దుర్గ నాగమణి ప్రాథమిక పాఠశాల ఉపాధ్యాయులు అంగన్వాడి చిన్నారుల తల్లులు తదితరులు పాల్గొన్నారు.

## ప్రజల సమస్యలు తీర్చడమే లక్ష్యం

**ప్రజాపక్షం/పాపన్నపేట :** ప్రజల సమస్యలను తీర్చడమే లక్ష్యమని బిజెపి కిసాన్ మోర్చా జిల్లా అధ్యక్షులు బైండ్ల సత్యనారాయణ అన్నారు. మండల పరిధిలోని కొత్తపల్లిలో ఎడవ వార్డులో త్రాగు నీటి సమస్య ఉందని తమ దృష్టికి కాలనీవాసులు తేవడంతో బోరు బావిలో సింగల్ ఫేజ్ నూతన మోటర్ ను బిగించారు. దీనితో కాలనీవాసుల నీటి సమస్య తీరింది అన్నారు. ఈ కార్యక్రమంలో బైండ్ల ముత్యం కుమార్, సత్యనారాయణ, రాజు, రాము, కృష్ణ, అంతయ్య తదితరులు పాల్గొన్నారు.

## మత్తు పదార్థాలతో నష్టంపై విద్యార్థులకు అవగాహన

**ప్రజాపక్షం/కౌడిపల్లి :** జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ ఆదేశాల మేరకు మండల కేంద్రంలోని ట్రైబల్ వెల్ఫేర్ బాలుర ఆశ్రమ పాఠశాలలో సోమవారం రోజున మత్తు పదార్థాల వినియోగంతో వచ్చే నష్టాలపై ఆరు, ఏడవ తరగతి విద్యార్థులకు అవగాహన కల్పించారు. సైకియాట్రిస్ట్ దుర్గ మాట్లాడుతూ మత్తు పదార్థాలకు బానిసై ఎంతో మంది విద్యార్థులు వారి జీవితాలను కోల్పోవడం జరుగుతుందని తెలిపారు. మత్తు పదార్థాల వినియోగంపై వచ్చే నష్టాలు విద్యార్థులకు కులం కుశంగా తెలిపారు. ఈ కార్యక్రమంలో సురేష్, హెచ్‌డబ్ల్యుఓ జయరాజు, ఉపాధ్యాయుల బృందం విద్యార్థులు ఉన్నారు.